నల్లగొండ వార్త







నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 01, ఏప్రిల్ 2026 16 పేజీలు




ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులు నష్టపోతున్నారు. వానాకాలంలో వరి పంట కోతకు వచ్చే సమయానికి తుఫానులు రావడంతో వరి పైర్లు నీట మునిగి రైతులు నష్టపోయిన సందర్భాలు ఉన్నాయి. యాసంగి పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో పాటు ఈదురు గాలులు రావడంతో అన్నదాత మరింత నష్టపోతున్నారు. గత నాలుగైదు సంవత్సరాలుగా ఈ పరిస్థితులు ఎదుర్కొంటున్న అన్నదాతకు అవస్థలు తప్పడం లేదు. రెండు రోజులుగా రాష్ట్రంలో వాతావరణం మారింది. పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలలో అకాల వర్షాలు కురుస్తున్నాయి.

# ఆందోళనలో.. అన్నదాత



ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా వాతావరణంలో మార్పు వచ్చింది. తేలికపాటి గాలులు వీచడంపాటు సన్నటి జల్లులు పడుతున్నాయి. వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొనడంతో అన్నదాత ఆందోళన చెందుతున్నారు. చేతికి వచ్చే పంట నీటి పాలు అవుతుందేమోన ని ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో యాసంగి సీజన్లో తొమ్మిది లక్షల ఎకరాల పైచిలుకు వరి సాగు చేశారు. సూర్యాపేట జిల్లాలో నాలుగు లక్షల ఎకరాల పైచిలుకు వరి సాగు చేశారు. యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేసుకునేందుకు అధికార యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో నాలుగు లక్షల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేసి అందుకు అనుగుణంగా దొడ్డు, సన్నధాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పు రావడంతో అకాల వర్షాలు వస్తాయేమోనని అన్నదాత ఆందోళన చెందుతున్నారు.

2లో..

- రాష్ట్రంలో అకాల వర్షాలు
- మారిన వాతావరణం
- ప్రారంభమైన వరి కోతలు



2లో..

## గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలి



**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 31

గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ,మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ,వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలి . గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలి. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరు కావాలి. గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ




వార్త ఎఫెక్ట్

## పోలీసు అధికారుల తీరుపై మంత్రి ఉత్తమ్ సీరియస్ ?

2లో..

హుజూర్నగర్ (గరిడేపల్లి), ప్రభాతవార్త

ఇటీవల మార్చి 15వ తేదీన వార్త దినపత్రికలో ఎస్సై పోస్టింగ్ ల కోసం పైరవీలు అన్న కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే...... ఈ కథనం జిల్లా మునతాధికారులలో, పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిందని తెలిసింది. నాలుగు రోజుల క్రితం

- కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలోని అధికారుల తీరుపై చర్చ
- పనితీరు మార్చుకోవాలని హెచ్చరించిన మంత్రి
- విధుల్లో రాజకీయ జోక్యం ఉండదని హామీ
- అవినీతి పాల్పడితే చర్యలు తప్పవు
- రేపో... మాపో... రెండు నియోజకవర్గాల్లో ఎస్ఐల బదిలీలు
- వార్త కథనం ప్రభావం

## ఆందోళనలో అన్నదాత

### మొదటి పేజీ తరువాయి..

పెట్టిన పెట్టుబడి అంతా బూడిదలో పోసిన పన్నీర్ అవుతుందని ఆవేదన చెందుతున్నారు. వాతావరణంలో మార్పుతో వరి పొలాలకు దోమ పోటు, అగ్గి తెగులు సోకడంతో వేల రూపాయలు ఖర్చు చేసి తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకున్నారు. దీంతో పెట్టుబడి పెరిగింది. ప్రభుత్వం ఒక ఎకరానికి మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించింది. రైతులే సొంతంగా పెట్టుబడి పెట్టుకుని యాసంగి వరి సాగు చేశారు. ఆరుగాలం కష్టికి పంటను పండించగా వాతావరణం మారడంతో పరిస్థితి ఏంటా అని వాపోతున్నారు. వ్యవసాయ బోర్లు, బావులు ,కింద కూడా వరి సాగు చేశారు. ఫిబ్రవరి మాసంలోనే భూగర్భ నీటిమట్టం అడుగం టడంతో పంటలు ఎండిపోకుండా రైతులు ఎన్నో చర్యలు తీసుకున్నారు. రాత్రి పగలు లు పొలాల వద్ద కాపలా ఉండి పొలాలకు నీళ్లు పెట్టారు. ఇది ఇలా ఉండగా మామిడి, నిమ్మ తోటలో రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే స్వల్పంగా గాలులు వీస్తున్న నేపథ్యంలో మామిడి పిందెలు నేల రాలుతున్నాయి. నిమ్మకాయలు కూడా నేల రాలుతున్నాయి. ముందస్తు యాసంగి వరి సాగు చేసిన రైతులు వరి పొలాలు కోసి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. యంత్రాలను వినియోగించి యుద్ధ ప్రాతిపదికపై ధాన్యాన్ని ఇంటికి తరలించే పనిలో నిమగ్నమయ్యారు. యంత్రాలను వినియోగించి త్వరితగతిన వ్యవసాయ పనులు పూర్తి చేసుకుంటున్నారు.

## అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు..?

### మొదటి పేజీ తరువాయి..

**ఆరకొర సౌకర్యాల నడుమ కొనసాగుతున్న ఐసిడిఎస్ కేంద్రాలు**

**విద్యార్థులకు తప్పని తిప్పలు**

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2102 కేంద్రాలు అద్దెభవనాల్లోనే**

**నల్గొండ జిల్లాలో 945, సూర్యాపేట జిల్లాలో 6 34 ,యాదాద్రి జిల్లాలో 523 కేంద్రాల చొప్పున అద్దె భవనాల్లోనే**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఐసిడిఎస్ (అంగన్‌వాడీ) కేంద్రాల సమస్యల లోగిళ్ల నడుమ కొట్టుమిట్టాడుతున్నాయి .చిన్నారుల పోషణ, ప్రీ స్కూల్ విద్య, గర్భిణీలు-బాలింతల ఆరోగ్య సంరక్షణ కోసం కీలకంగా ఉండాల్సిన ఈ కేంద్రాలు ఇప్పటికీ అద్దె భవనాల్లోనే కొనసాగడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. శాశ్వత భవనాల లేమితో వేలాది మంది లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది.ఉమ్మడి జిల్లాలో మొత్తం 4203 ఐసిడిఎస్ కేంద్రాలు ఉండగా అందులో 2102 ఐసిడిఎస్ కేంద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. ఇందులో నల్గొండ జిల్లాలో 1209 కేంద్రాల్లో ఉంటే అందులో 945 అద్దె భవనాల్లోనే, సూర్యాపేట జిల్లాలో 1209 కేంద్రాలు ఉంటే అందులో 634 కేంద్రాలు అద్దె భవనాల్లోనే, యాదాద్రి భువనగిరి జిల్లాలో 901 కేంద్రాలుంటే అందులో 523 అద్దభవనాల్లోనే కొనసాగుతున్నట్లు తెలుస్తుంది .ఈ సంఖ్యలు చూస్తే, అంగన్‌వాడీ వ్యవస్థ ఎంత పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల లోపంతో కొనసాగుతోందో అర్థమవుతోంది.అద్దె భవనాల్లో నడుస్తున్న కేంద్రాల్లో పరిస్థితి చాలా చోట్ల దయనీయంగా ఉంది. అనేక కేంద్రాలు చిన్న గదుల్లోనే కొనసాగుతుండటంతో పిల్లలు గుంపులుగా కూర్చోవాల్సి వస్తోంది. గాలి, వెలుతురు సరిపోకపోవడం వల్ల పిల్లలు అసౌకర్యానికి గురవుతున్నారు. తాగునీటి సదుపాయం లేకపోవడం, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. కొన్ని కేంద్రాల్లో వంటగది లేకపోవడంతో పౌష్టికాహారం తయారీ కూడా ఇబ్బందికరంగా మారుతోంది.వర్షాకాలంలో పరిస్థితి మరింత దిగజారుతోంది. పైకప్పులు కారడం, గోడలు తడిసిపోవడం వల్ల కార్యకలాపాలు నిలిచిపోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కొన్నిచోట్ల పాత భవనాలు ప్రమాదకరంగా మారినా కూడా అదే చోట సేవలు కొనసాగించాల్సి వస్తోంది. దీంతో చిన్నారుల భద్రతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ప్రీస్కూల్ విద్యలో కూడా ఈ పరిస్థితి ప్రభావం చూపుతోంది. సరైన వాతావరణం లేకపోవడంతో పిల్లల్లో చదువుపై ఆసక్తి తగ్గుతోంది. ఆటపాటల కోసం స్థలం లేకపోవడం, విద్యా సామగ్రి నిల్వ చేయడానికి సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల అభ్యాసం ప్రభావితమవుతోంది. పౌష్టికాహార పంపిణీ కూడా సక్రమంగా జరగకపోవడం గమనార్హం.అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిమిత స్థలంలో అన్ని సేవలు అందించాల్సి రావడం, అద్దె భవన యజమానుల ఒత్తిడులు, అద్దె పెంపులు వంటి సమస్యలు వారిపై అదనపు భారం మోపుతున్నాయి. కొన్ని చోట్ల అద్దె చెల్లింపులు ఆలస్యమవడంతో భవన యజమానులు కేంద్రాలను ఖాళీ చేయమని ఒత్తిడి తెస్తున్న సందర్భాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత విషమంగా ఉంది. కొన్నిచోట్ల వ్యక్తిగత ఇళ్లలో, షెడ్లలో, పాత గోడల మధ్య కేంద్రాలు నడుస్తుండడం వల్ల చిన్నారుల భద్రతకు ముప్పు వాటిల్లుతోంది. సురక్షితమైన నేల, కిటికీలు, తలుపులు వంటి కనీస సదుపాయాలు కూడా లేని కేంద్రాలు ఉన్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో ఐసిడిఎస్ లక్ష్యాలు పూర్తిగా నెరవేరడం కష్టమవుతోంది.

పోషణ, ఆరోగ్యం, వి!!ద్యఈ మూడు ప్రధాన అంశాలు దెబ్బతింటున్నాయి. ఇది భవిష్యత్ తరాల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రభావం చూపే ప్రమాదం ఉంది.ప్రభుత్వం ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి పలు పథకాలు ప్రకటించినప్పటికీ, వాటి అమలు వేగం మాత్రం తక్కువగా ఉన్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. శాశ్వత భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి, దశలవారీగా అన్ని కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు ప్రజా ప్రతినిధులు సూచిస్తున్నారు.ప్రతి కేంద్రానికి తాగునీరు, మరుగుదొడ్లు, వంటగది, పిల్లల ఆట స్థలం, భద్రతా సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే అంగన్‌వాడీ సిబ్బందికి అవసరమైన వనరులు, శిక్షణ అందించడంతో సేవల నాణ్యతను మెరుగుపరచాలి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే అద్దె భవనాల్లో ఇంకెన్నాళ్లు?" అనే ప్రశ్నకు సమాధానం లేకుండానే పరిస్థితి కొనసాగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భవిష్యత్తు దృష్ట్యా ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని సామాజిక వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## పోలీసు అధికారుల తీరుపై మంత్రి ఉత్తమ్ సీరియస్ ?

### మొదటి పేజీ తరువాయి..

కోదాడు, హుజూర్నగర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు అందరిని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హైదరాబాదుకు పిలిపించినట్లు సమాచారం. ఈ సమావేశంలో పలువురు పోలీస్ అధికారుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. రెండు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న కొంతమంది ఎస్సై గారు తీరు మార్చుకోవాలని ఆయన సూచించినట్లు సమాచారం. ఫైరవీలకు ఎటువంటి తావు లేదని, అధికారులు తమ నిర్వహించే విధుల్లో ఎలాంటి రాజకీయ జోక్యం ఉండదని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిసింది. విధుల్లో ఎస్ఐలు సక్రమంగా పనిచేయాలని ఎలాంటి అవినీతికి పాల్పడిన ఆధారాలతో ఫిర్యాదులు వచ్చిన అధికారులపై వేటు తప్పదని మంత్రి హెచ్చరించినట్లు సమాచారం. హుజూర్నగర్ నియోజకవర్గంలోని హుజూర్నగర్ టౌన్, మఠంపల్లి స్టేషన్లకు చెందిన ఎస్ఐలు తప్ప, రెండు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న సిఐలు, ఎస్సైలు అందరూ మంత్రి ఏర్పాటుచేసిన సమావేశానికి హాజరైనట్లు తెలిసింది. కోదాడు, హుజూర్నగర్ నియోజక వర్గం త్వరలో సిఐలు, ఎస్సైలు బదిలీలు ఉన్నాయని సమాచారం అందుతున్న ప్రస్తుత సమయంలో మంత్రి ఉత్తమ్ రెండు నియోజకవర్గాలకు చెందిన పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి పనితీరుపై, ప్రస్తుతం ఎదురవుతున్న పరిస్థితులపై సీరియస్ గా చర్చించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ సమయంలో కొంతమంది ఎస్ఐల పనితీరుపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళలపై, ఫిర్యాదుదారులపై అగౌరపరిచే విధంగా మాట్లాడటం చేయకూడదని మంత్రి సున్నితంగా కొంతమందిని మందలించి వారి పనితీరు మార్చుకోకపమందలించి తప్పదన్నట్లుగా హెచ్చరించినట్లు తెలిసింది. వార్త పత్రికలో ఎస్ఐల బదిలీలపై, ఫైరవీలపై కథనం రావటం, జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులు పరిస్థితులపై ఆరా తీయటం, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేయటం తో పోలీసు వర్గాల్లో అంతర్గతంగా చర్చనియాంశంగా మారింది. రేపో..... మాపో... ఎస్ఐల బదిలీలు : అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడటంతో రేపో.... మా పో... కోదాడ, హుజూర్నగర్ రెండు నియోజకవర్గాల్లో ఎస్సైలను పూర్తి స్థాయిలో బదిలీలు జరగనున్నట్లు సమాచారం. ఈ మేరకు జిల్లా ఉన్నతాధికారులు జాబితా కూడా సిద్ధం చేసి ఏ క్షణాల్లో నైనా బదిలీల ప్రక్రియ ఉండవచ్చన్న చర్చ పోలీసు వర్గాల జరుగుతుంది. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే బదిలీలు జరిగే ఎస్సైల జాబితాను సిద్ధం చేసినట్లు సమాచారం. రెండు నియోజకవర్గాల్లోని ఎస్సైలు అంతా బదిలీలపై చర్చించుకుంటున్నారు. ఏ పోలీస్ స్టేషన్కు ఎవరు బదిలీ అవుతారో అని, ఎవరెవరికి పోస్టింగులు దక్కుతాయో, పోస్టింగులు దక్కని వారు ఎవరో అనే విషయాలపై సర్వత్ర పోలీసు వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.... ఏది ఏమైనప్పటికీ మంత్రి హెచ్చరికలతో రెండు నియోజకవర్గాల్లో పనిచేస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరు ఏ మేరకు మారుతుందో వేచి చూడాల్సిందే.

## గ్రామ,మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ,వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడాలి, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## జిల్లాలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు...

### యాసంగి ధాన్యం ప్రతి గింజ కొనుగోలు చేయాలి..

### జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మార్చి 31 ప్రభాతవార్త**

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలసి కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జులు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలుకొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా ఉన్నదని, అందులో సన్న రకం 1,35,365 మెట్రిక్ టన్నులు, దొడ్డు రకం 51,944 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 168 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు కూడా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం ధాన్యాన్ని ఏ, బి గ్రేడ్‌లుగా విభజించి మద్దతు ధరలు నిర్ణయించినట్లు తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి గ్రేడ్‌కు రూ. 2369 ధరలు నిర్ణయించగా, సన్న రకం వడ్లకు అదనంగా రూ. 500 బోనస్ ఇవ్వబడుతుందని వెల్లడించారు. ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు, హమాలీలు ఎండబారకుండా టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించాలని సూచించారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రద్దీ నియంత్రణ కోసం క్రాప్ బుకింగ్ ఆధారంగా రైతులకు టోకెన్లు జారీ చేయాలని, అవసరమైన ఏర్పాట్లపై చెక్‌లిస్ట్ జారీ చేసి, దాని ప్రకారం చర్యలు తీసుకొని ధృవీకరణ నివేదికలు సమర్పించాలని సూచించారు. సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా జిల్లాలో చెక్‌పోస్టుల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు ఆన్‌లైన్ నమోదు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, రవాణాలో జాప్యం జరగకుండా మిల్లర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ధాన్యం విక్రయాలపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే రైతులకు మెరుగైన ధర లభిస్తుందని, రైతులను సన్నద్ధం చేయాలని సూచించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత సెంటర్ ఇన్‌చార్జ్‌లు, మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, బ్యాంక్ వివరాలు, పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ వెంట తీసుకురావాలని సూచించారు. ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నెంబర్‌కు వచ్చే ఓటీపీ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతుందని తెలిపారు. గన్నీ సంచులు సరిపడా నిల్వలో ఉంచి, ఆన్‌లైన్ నమోదు చేసిన రైతులకు మాత్రమే ఇవ్వాలని, వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, మాయిశ్చర్ మీటర్లు సిద్ధంగా ఉంచాలని, బ్యానర్ల ద్వారా మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాలు, అధికారుల సంప్రదింపు వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. సన్న వడ్లు, దొడ్డు వడ్లకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఐరిస్ స్కానర్ ద్వారా మాత్రమే ప్రక్రియ పూర్తి అవుతుందని, డేటా ఎంట్రీ సమయంలో రైతు తప్పనిసరిగా హాజరుగా ఉండాలని తెలిపారు. తూకపు పరికరాలను తనిఖీ చేసి సీల్స్ వేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని ఆదేశించారు.

# వడదెబ్బ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం బాసట

**చిట్యాల రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :**



సూర్యుడు భగ భగ మండుతున్నాడు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతోంది. ఎండలతో పాటు ఊపిరాడని ఉక్కపోత మనుషులను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. ఈ ఎండ, ఉక్కపోతను తట్టుకోవడం సాధారణ ప్రజలకు కష్టమైంది. ముఖ్యంగా శ్రామికులు, రైతులు, రైతు కూలీలు, ఉపాధి కూలీలు జీవనోపాధి కోసం ఎండను సైతం లెక్కచేయకుండా పనిచేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో వారు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వడదెబ్బ కారణంగా జరిగే అనుకోని మరణాలు కుటుంబాలను ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ఇలాంటి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం అందిస్తోంది. అయితే ఈ పరిహారం పొందే విధానం గురించి చాలా మందికి అవగాహన లేకపోవడం గమనార్హం. ఇలాంటి సమయాల్లో ప్రభుత్వం నుంచి రావాల్సి న నష్టపరిహారం పొందాలంటే దీనిపై అవగాహన పెంచు కోవడం అవసరం. వడదెబ్బకు గురవుతున్న వారిలో అధికంగా పేదవారే ఉంటున్నారు. వారిలో చాలా మందికి నష్టపరిహారం ఎలా పొందా లో అవగాహన ఉండడంలేదు. కమిటీ సిఫార్సు తప్పనిసరి... వడదెబ్బకు




గురై మృతి చెందితే ప్రభుత్వం నష్టపరిహారం మంజూరు చేస్తుంది. వడదెబ్బ మృతులను నిర్ధారించేందుకు ప్రతి మండలంలో కమిటీ ఉంటుంది. దీనిలో వైద్యాధికారి, తహసీల్దార్, సబ్ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) సభ్యులుగా ఉంటారు. వడదెబ్బతో చనిపోయిన వారి వివరాలను కమిటీ సేకరించి నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్ పరిశీలనకు పంపుతుంది. ఆ నివేదికను కలెక్టర్ పరిశీలించిన తరువాత పరిహారం మంజూరు చేస్తారు. పరిహారం పొందే విధానం ఇలా.. వడదెబ్బ కారణంగా మరణం సంభవిస్తే కమిటీ సభ్యులకు తప్పకుండా సమాచారం అందించాలి. ఆ వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు ముందుగా వైద్యాధికారి ధ్రువీకరించాలి. పోలీసులు కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి సమీపంలోని ఆస్పత్రికి మృతదేహాన్ని తరలిస్తారు. అక్కడ పోస్టుమార్టం చేస్తారు. పోస్టుమార్టం నివేదికను వైద్యాధికారి పోలీసు స్టేషన్ కు అందజేస్తే ఎఫ్ఎఆర్ ఆధారంగా వడదెబ్బ మృతిగా నిర్ధారిస్తారు.ఆ నివేదికను తహసీల్దార్ ద్వారా ఆర్డీఓకు, అక్కడి నుంచి కలెక్టర్ పరిశీలనకు పంపిస్తారు. నివేదికను కలెక్టర్ పరిశీలించిన తరువాత వడదెబ్బతోనే మృతి చెందినట్లు నిర్ధారణ అయితే మృతుడి కుటుంబానికి రూ.4 లక్షల పరిహారం అందజేస్తారు.

# ఓసిటిఎల్ సంస్థలో అత్యవసర మాక్ డ్రిల్ విజయవంతం

### పరిశ్రమలలో కార్మికుల భద్రతకు చర్యలు చేపట్టాలి



**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 31** నల్గొండ జిల్లా నార్కట్‌పల్లిలోని ఓ సి టి యల్ (ఆయిల్ కంట్రీ ట్యూబ్యులర్ లిమిటెడ్ ) సంస్థలో జిల్లా పరిపాలన ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అత్యవసర మాక్ డ్రిల్ ( ఎమర్జెన్సీ మాక్ డ్రిల్)విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీల విభాగం అధికారులు, పోలీస్, ఫైర్, హెల్త్ శాఖలు మరియు ఇతర సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పరిశ్రమలలో కార్మికుల భద్రత పట్ల చేపడుతున్న చర్యలను సమీక్షించడానికి వచ్చిన అధికారుల సమక్షంలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్‌లో ఎల్పిజి పంప్ హౌస్‌లో ఫిల్టర్ మార్పే సమయంలో గ్యాస్ లీకేజీ జరిగినట్లుగా పరిస్థితిని సిమ్యులేట్ చేసి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సి న చర్యలను ప్రదర్శించారు. ఈ యూనిట్‌లో 55 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న ఎల్పిజి బుల్లెట్ స్టోరేజ్ ఉన్నందున, ప్రమాద నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.లీక్ డిటెక్షన్, అలారం యాక్టివేషన్, వెంటనే సిబ్బందిని ఖాళీ చేయించడం (ఎవాక్యుయేషన్), ఇగ్నిషన్ సోర్సులను నియంత్రించడం, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వంటి చర్యలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. అదేవిధంగా ఎల్పీజీ వేపర్ క్లౌడ్‌ను నియంత్రించేందుకు స్ప్రింక్లర్ కూలింగ్ సిస్టమ్, ఫైర్ మానిటర్లు, హైడ్రెంట్ సిస్టమ్‌లను వినియోగించారు.ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.వి. శ్రీదేవి మాట్లాడుతూ, ఇటువంటి మాక్ డ్రిల్లులు ఉద్యోగులకు ప్రాక్టికల్ లెర్నింగ్‌గా ఉపయోగపడతాయని, నిజ జీవిత ప్రమాదాల సమయంలో ఎలా స్పందించాలో అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు. ముఖ్యంగా "గోల్డెన్ అవర్స్"లో తీసుకునే తక్షణ చర్యల ద్వారా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం మరియు పర్యావరణ ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు.ఈ మాక్ డ్రిల్ సమగ్ర ప్రణాళికతో, విభాగాల మధ్య సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడిందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ డ్రిల్‌లో రిస్క్ టీమ్ సభ్యులు సమర్థవంతంగా ప్రదర్శన నిర్వహించి, అత్యవసర పరిస్థితుల్లో తమ ప్రతిస్పందన సామర్థ్యాన్ని చాటిచెప్పారు. కార్యక్రమంలో కంపెనీ జనరల్ మేనేజర్ వి. సుధీర్, హెచ్ఆర్ మేనేజర్ కే. సతీష్ కుమార్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జి. సతీష్ కుమార్, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎస్. జంగయ్య, నార్కట్‌పల్లి తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు, ఆర్ఐ కె.వి. తరుణ్, సేఫ్టీ ఆఫీసర్ ఎం. రామలింగారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ పి. సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం మండలం తాసిల్దార్‌గా బూసిరెడ్డి రామకృష్ణ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**చింతలపాలెం (ప్రభాత వార్త) మార్చి 31:**



చింతలపాలెం మండల తహ సీల్దారుగా ఎస్బూసిరెడ్డి రామకృష్ణ రెడ్డి మంగళ వారం పదవి బాధ్యతలు చేపట్టారు. నడిగూడెం తాసిల్దార్ కార్యా లయంలో తాసిల్దారుగా పనిచేస్తున్న ఈయన చింతలపాలెం మండలానికి బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దార్ సూరయ్య నడిగూడెంకు బదిలీ అయ్యారు. నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

# తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

**జాజిరెడ్డిగూడెం, మార్చి 31 (ప్రభాత వార్త):**



మండలంలోని జాజిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పల్స యాదయ్య రోజువారీ విధులలో భాగంగా కళ్ళు గీయడానికి తాటి చెట్టు ఎక్కగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యాదయ్యను వెంటనే స్థానికులు సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## నేరాలు-దారుణాలు

# తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడు మృతి.

### సంతాపం తెలిపిన గీత కార్మిక సంఘం నాయకులు.



**మఠంపల్లి. మార్చి 31 ప్రభాతవార్త:** మండలంలోని వరదాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు హుస్సేన్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి సోమవారం మృతి చెందాడు చెట్టు పైకి ఎక్కిన సమయంలో మోకు తెగిపోవడంతో కిందపడి తలకు బలమైన గాయం కావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయాడు మంగళవారం పలు పార్టీల నాయకులు మట్టపల్లి గౌడ అన్నదాన సత్రం కమిటీ చైర్మన్ దొంతగాని రాములు దుర్గయ్య, చంద్రయ్య అంజయ్య హుస్సేన్ గౌడ్ మృతదేహంపై పూలమాలలు వేసి సంతాపం తెలియజేశారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని తెలిపారు మృతి చెందిన వ్యక్తి ని కల్లుగీత వృత్తిని నమ్ముకుని కుటుంబాన్ని పోషిస్తున్నాడని అలాంటి వ్యక్తి మృతి చెందడంతో కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందని ప్రభుత్వం వెంటనే స్పందించి మృతుడికి ఎక్స్ గ్రేషియా అందించాలని వారు కోరారు

# ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

**అడ్డగూడూరు, మార్చి 31 (ప్రభాత వార్త):**



మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో ఆర్థిక సమస్యలతో ఓవ్యక్తి ఆత్మహ త్య సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం ఎస్ఐ తెలిపిన వెంకట్ రెడ్డి వివరాల ప్రకారం మానాయికుంట వాసి బోడ వెంకటయ్య(50) కుటుంబంలో జీవిస్తూ అదేగ్రామంలో కిరాణా షాప్ నడుపుతూ జీవనం కొనసాగించేవాడని. అయితే గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడుతున్నారని ఈ మేరకు సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు.

ఆర్థిక సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య
అడ్డగూడూరు, మార్చి 31 (ప్రభాత వార్త):



మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో ఆర్థిక సమస్యలతో ఓవ్యక్తి ఆత్మహ త్య సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం ఎస్ఐ తెలిపిన వెంకట్ రెడ్డి వివరాల ప్రకారం మానాయికుంట వాసి బోడ వెంకటయ్య(50) కుటుంబంలో జీవిస్తూ అదేగ్రామంలో కిరాణా షాప్ నడుపుతూ జీవనం కొనసాగించేవాడని. అయితే గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడుతున్నారని ఈ మేరకు సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త :** మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామ శివారులో చెట్టు కింద పేకాట ఆడుతున్న ముగ్గురుని మంగళవారం మిర్యాలగూడ గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొంతమంది పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య సిబ్బంది తో కలిసి దాడి చేయగా ముగ్గురు నిందితులు పట్టుబడగా వారి నుండి రూ.3200 నగదు, సెల్ ఫోన్, ఒక షిఫ్ట్ కారు స్వాధీన పరుచుకుని రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.




## సాగర్ సందర్శించిన ఏ ఎస్ ఓ ల బృందం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త మార్చి,: 31

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను మంగళవారం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అమర్జిత్ సింగ్ ఆధ్వర్యంలో 70 మంది సందర్శించారు. వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతూ భారత్ దర్శన్ లో భాగంగా సాగర్ చేరుకున్న వీరికి ప్రోటోకాల్ ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియాన్ని, నాగార్జునసాగర్ డ్యామ్ ను సందర్శించారు. అనంతరం బుద్ధవనములోని బుద్ధ చరితవనం, జాతకవనం, ధ్యానవనం, స్తూపవనాలను సందర్శించి మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. వీరికి బుద్ధవనం



ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధ దమ్మం గురించి వివరించారు. అనంతరం మహాస్థూపం ధ్యాన మందిరంలో వీరిచే ధ్యానం చేయించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జున కొండ, నాగార్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు.

## దాసి సుదర్శన్ స్మారక సదస్సు

### నేడు విశిష్ట కళాకారుడి ద్వితీయ వర్ధంతి

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 31

నాగార్జునసాగర్ గడ్డపై మూడు దశాబ్దాలకు పైగా సాహిత్య,కళా రంగాల్లో చెరగని ముద్ర వేసిన ప్రముఖ చిత్రకారుడు,జాతీయ అవార్డు గ్రహీత పిట్టంపల్లి దాసి సుదర్శన్ స్మృత్యర్థం (ఏప్రిల్ 1న) భారీ స్మారక సదస్సు నిర్వహించనున్నారు.ఆయన మరణం సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొంటూ,దాసి సుదర్శన్ స్మారక కళా కేంద్రం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ స్మారక సదస్సులో భాగంగా ఉదయం భారతీయ సంస్కృతి మానవీయ విలువలు అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఉంటుంది.మానవ వికాస వేదిక కేంద్ర కమిటీ అధ్యక్షులు బి.సాంబశివరావు ప్రధాన ప్రసంగం చేయనున్నారు.వేనేపల్లి పాండురంగారావు,ప్రముఖ కార్టూనిస్టు నర్సిం,కిరణ్మయిలు ఈ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలు చేపట్టనున్నారు.మధ్యాహ్నం జరిగే సదస్సులో సమాజ వికాసంలో పుస్తకాల పాత్ర అనే అంశంపై విస్తృత చర్చ జరగనుంది.తెలంగాణ మరో గ్రంథాలయ ఉద్యమ నాయకులు కస్తూరి ప్రభాకర్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సులో ప్రముఖ కవి యాకూబ్,రచయితలు గంగాదేవి యాదయ్య,బండారు విజయ డాక్టర్ కృష్ణ కౌండిన్య,పగడాల నాగేందర్,మునస వెంకట్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకుంటారు.ఆ తరువాత సాయంత్రం 5 గంటలకు ఒక విశిష్ట ఘట్టం ఆవిష్కృతం కానుంది.సుమారు 300 మందికి పైగా కవులు రచించిన యుద్ధం శాంతి అనే భారీ కవితా సంకలనాన్ని డాక్టర్ జల్ది విద్యాధర్ ఆవిష్కరించనున్నారు.ఈ పుస్తకాన్ని సరికొండ నరసింహారాజు సభకు పరిచయం చేస్తారు.దాసి సుదర్శన్ కేవలం చిత్రకారుడు మాత్రమే కాదు,ఒక గొప్ప ఉపాధ్యాయుడిగాసమాజ హితాన్ని కోరే కళాకారుడిగా ఎందరికో స్ఫూర్తినిచ్చారు. ఆయన స్మారక సదస్సుకు సాహితీ మిత్రులు కవులురచయితలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆహ్వాన కమిటీ (మోహన్ రాజు,మున్నాభాయ్,సమతా ప్రసాద్, లోకేశ్వర్,బాలేశ్వర్,హరి తెలిపారు

## బాలికల వసతి గృహాలను సందర్శించిన డీఈవో

హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:



జిల్లా విద్యాశాఖాధికారి బి. భిక్షపతి మంగళవారం హాలియాలోని బిసి ,ఎస్సి బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి వసతుల పట్ల,నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా వసతి గృహాలలో సివిల్ వర్క్స్ గురించి సూచనలు చేసి విద్యార్థినులతో హాస్టల్లో ఉన్నటువంటి వసతులు మరియు భోజనము గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట అనుముల మండల విద్యాధికారి ఎం.శ్రీనయ్య, హాస్టల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

## డ్రగ్స్ మత్తు పదార్థాలపై పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు అవగాహన

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 31



పైలాన్ కాలనీలోని పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులకు విజయపురి టౌన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం మరియు రోడ్డు భద్రత తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నాగార్జునసాగర్ టౌన్ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం అనేది ఒక విషయం వలయం అని సరదాగా మొదలయ్యే ఈ అలవాటు మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఆలోచన శక్తిని హరిస్తుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు క్రీడల పై తమ దృష్టి ఉంచాలని, రోడ్డు భద్రత మరియు బాధ్యతయుతమైన డ్రైవింగ్ పై విద్యార్థులు దృష్టి పెట్టాలని అన్నారు. సురక్షి తంగా గమ్యాన్ని చేరుకోవడం(ఎరైవ్ ) కాకుండా ప్రాణాలతో ఇంటికి రావడం(ఎలైవ్) కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ వాడవద్దని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు అందిస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య , హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు సతీష్ రెడ్డి జావేద్ సతీష్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ బాలల పరిరక్షణ కమిటీల అవగాహన సదస్సు

హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:



ప్రజా పాలనలో భాగంగా మంగళవారం అనుముల మండలంలోని ఇబ్రహీంపేట, కొరివేణి గూడెం గ్రామలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు, అక్రమ దత్తత, శిశు విక్రయాలు, బాల కార్మికులు, స్కూల్ డ్రాప్ అవుట్ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వంశీకృష్ణ, పేర్ల వసుమతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ,పి.పావని, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం యన్ మహేష్, జీ పి ఓ. రామచంద్రయ్య, స్కూల్ హెడ్మాస్టర్ సైదులు, ఏ ఎన్ ఎం పూలకల, ఆశా వర్కర్ ధనమ్మ, అంగన్వాడి టీచర్స్ ఫర్జానా , బాజిద, గౌసియా, సునీత, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తలకు స్థిర వేతనం అందించాలి

త్రిపురారం, మార్చి 31 ప్రభాతవార్త:.



పేదలకు ప్రభుత్వ వైద్యం అందించడంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు రోగు లకు క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు స్తి రి కరించినకనీస 18 వేల రూపాయల వేతనం అందిస్తానన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు పరచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు అన్నారు. వేతనాల పెంపు కొరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ధర్నా చేపట్టిన ఆశా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో సైతం ఆశ వర్కర్ల సేవలు అద్వితీయమని, అలాంటి వారికి పనికి తగిన వేతనం కాకుండా నామమా త్రంగా చెల్లించి శ్రమ దోపిడీ చేస్తున్నారన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల వైద్యాధికారి చింతమల్ల వనితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం నాయకులు సలీమా, అశ్విని, పద్మ, ప్రేమలత, దుర్గమ్మ, దమయంతి, సీత తదితరులున్నారు

## జయరాం తండాలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

పెద్దవూర మార్చి 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని జయరాం తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ రమావత్ శ్రీను నాయక్ బాలల పరిరక్షణ కమిటీ ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో 18 సంవత్సరాల లో పు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలపై, బాల్యవివాహాలు , ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించారు. అక్రమ దత్తత ల, శిశు విక్రయాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కమిటీ ప్రతి నెలా పంచాయతీ సెక్రటరీ సమక్షంలో నిర్వహించుకోని గ్రామంలో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట వున్న పిల్లలను గమనించాలని, 18 సంవత్సరాల నిండకుండా వివాహాలు చేయ్యవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ రమావత్.స్వామి, యూత్ లీడర్ రమావత్.లాలు నాయక్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎస్ .వెంకాయమ్మ, , అధ్యక్షుడు రమావత్ పీకా , టీచర్స్ పి.పద్మలత, కళావతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్

నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి, 31:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగార్జునసాగర్ లో స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్వచ్ భారత్ నిర్వహించారు. నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, అసిస్టెంట్ కమాండెంట్ విజయభాస్కరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసరావు, ప్రతాప్ నాయుడు ఆధ్వర్యంలో ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డిఐజి మాధవరావుల ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాన్ని పైలాన్ పిల్లర్ నుంచి లెఫ్ట్ ఎర్త్ డ్యాం చివరి వరకు ఇరుపక్కల స్వచ్ఛత భారత్ కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 99 యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి మంగళ వారం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగానే అనేకసార్లు స్వచ్ భారత్, రక్త దాన శిబిరం, అనాధ పిల్లలకు, పేదవారికి దుస్తులు, ఆహార పదార్థాల అందజేత లాంటి కార్యక్రమాలు నిర్వహించి ఎస్ పి ఎఫ్ విభాగాన్ని ఉన్నత స్థాయిలో నిలిచే విధంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నందికొండ మున్సిపాలిటీకి చెందిన మహారాజుల సేవా సంఘం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొండ కౌన్సిలర్లు, సాగర్ డ్యాం ఏఈ నరసింహమూర్తి, నాగార్జునసాగర్ లోని జెన్కో ఎస్ పి ఎఫ్ విభాగం, సాగర్ ప్రాజెక్ట్ భద్రత విభాగం, మిర్యాలగూడకు చెందిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కరెన్సీ చెస్ట్ విభాగం, సాగర్ డ్యామ్ సిబ్బంది,నందికొండ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పరిపాలనలో పారదర్శకత, సేవల మెరుగుదలపై దృష్టి సాధిస్తా .

**డీఈఓగా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకారం ••**

యాదగిరిగుట్ట మార్చి 31 (ప్రభాతవార్త

):యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనర సింహస్వామి దేవస్థానం నూతన డీఈఓగా నవీన్ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ పరిపాలన కార్యాలయంలో సంబంధిత అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చక వర్గాలు నూతన డీఈఓకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించగా, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిపాలనలో కొత్త ది? నూతన డీఈఓగా బాధ్యతలు చేపట్టిన నవీన్ కుమార్ దేవస్థానం పరిపాలనను మరింత క్రమబద్ధంగా, పారదర్శకంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన దర్శన సౌకర్యాలు, ఆలయ పరిసరాల



పరిశుభ్రత, క్రమశిక్షణ, సిబ్బంది సమన్వయం సేవల వేగవంతం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన అన్నారు. భక్తులకు మెరుగైన సేవలే లక్ష్యం యాదగిరిగుట్టకు రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా సేవలను మెరుగుపర్చడం, అంతర్గత పరిపాలనను బలోపేతం చేయడం, వంటి వ్యవహారాలను చక్కదిద్దుతానని ఆయన అన్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం తమ ప్రాధాన్యతగా ఆయన ఆయన తెలిపారు. దేవస్థానం పరిధిలోని వివిధ విభాగాల పనితీరు, అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యాలు, పెండింగ్ అంశాలపై నూతన డీఈఓ త్వరలో సమీక్ష చేసి ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళతానని ఆయన అన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన డీఈఓగా నవీన్ కుమార్ బాధ్యతలు స్వీకరించడంతో ఆలయ పరిపాలనలో కొత్త మార్పులు చోటుచేసుకుంటా యన్న ఆశాభావం వ్యక్తమవు తోంది. ఇప్పుడు అందరి దృష్టి ఒక్కటే కొత్త డీఈఓతో భక్తులకు సేవలు మరింత మెరుగుపడతాయా?" లేదా అనేది వేచి చూడాల్సిందే.

# చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ**

**శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి**

చింతపల్లి, మార్చి31, ప్రభాతవార్త:

దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పనితీరు, స్టేషన్ పరిధిలోని పరిస్థితులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ మేనేజ్‌మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్ విభాగం, లాకప్, ఎస్. హెచ్. ఓ గది తదితర విభాగాలను జిల్లా ఎస్పీ పరిశీలించి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా తనిఖీ చేసి, కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు ఎటువంటి అలసత్వం వహించరాదని సూచించారు. దర్యాప్తులో ఉన్న కేసులను సమగ్రంగా విచారణ చేసి, చట్ట ప్రకారం



నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. గ్రామ పోలీసు అధికారులు ప్రతిరోజూ తమ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజా ఫిర్యాదులపై ఎటువంటి జాప్యం చేయకుండా బాధితులపట్ల తక్షణ స్పందన చూపాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బ్లూ కోల్ట్, పెట్రో కార్ విధుల్లో ఉన్న సిబ్బంది డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, స్టేషన్ పరిధిలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించి, మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ క్రైమ్, డయల్ 100 సేవల వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ బియ్యం అక్రమరవాణా, జూదం వంటి నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, నాంపల్లి సీఐ రాజు, చింతపల్లి ఎస్. ఐ రామూర్తి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత గమ్యాన్ని చేరుకోండి

కొండమల్లేపల్లి, మార్చి31, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసుశాఖఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చబడింది. ఇందులో భాగంగా కొండమల్లేపల్లిపోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు మంగళవారం ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ ప్రత్యేక వైద్యశిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షి ంచారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ డ్రైవర్‌కు కంటిచూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధానకారణం అవుతుందని, ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారైనా కంటిపరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్, ఇతర వాహనదారులు హాజరై





పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపంవల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగాపాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో, నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో



ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించడం జరిగింది. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, రోడ్డువెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటుచేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని, సురక్షి త ప్రయాణం – సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, ఎస్ఐ రమేష్, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నాంపల్లి, మార్చి31, ప్రభాతవార్త:

నాంపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని వివిద గ్రామాలకు చెందిన 77 మంది లబ్దిదారులకు 28లక్షల 48వేల 500రూపాయల విలువగల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆసరాగా నిలుస్తుందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో తాగునీరు సమస్యకి పరిష్కారం

మునుగోడు మార్చి 31 ప్రభాతవా



మ్తండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న సమస్యకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు తన ఖర్చులతో వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. మంగళవారం ఆసుపత్రిలో ఫిల్టర్ ను బిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వివిధ ఆరోగ్య కారణాలవల్ల వచ్చిన రోగులకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వెంటనే సమస్య పరిష్కారం కోసం 12 వేల 500 రూపాయలు ఖర్చుపెట్టి వాటర్ ఫిల్టర్ ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధురి, డాక్టర్ నర్మద ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది రమేష్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి దుర్మరణం....

చింతపల్లి, మార్చి31, ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలపరిధిలోని కుర్మేడు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కుర్మేడు గ్రామ శివారులో ఉన్న హైదరాబాద్‌కు చెందిన సంతోష్ వ్యవసాయ భూమిలోగల చేపల చెరువు వద్ద నిర్మల్ జిల్లా, కొసగుట్ట (రావి గూడెం)గ్రామం,, పెంచి మండలంకు చెందిన ఆత్రం శ్రీను దంపతులు( 42) రెండు నెలల నుండి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మంగళవారం ఉదయం ట్రాక్టర్‌ను చేపల చెరువు కట్ట మీదుగా తీసుకు వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టి, శ్రీనివాస్ మీద పడగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు వున్నారు. పోలీస్‌లు ఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామూర్తి తెలిపారు.

# ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**నకిరేకల్, మార్చి 30, ప్రభాతవార్త :**

ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ పిలుపునిచ్చారు. నకిరేకల్ మండలంలోని ఓగోడు, వల్లవాపురం, పాలెం, నోముల గ్రామాల్లో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ప్రజానాట్యమండలి కల కోసం కాదు, ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకాలను పోరాట ఆయుధంగా మలచుకుని ప్రజల్లో చైతన్యం నింపుతోందని పేర్కొన్నారు. సమాజంలో మార్పు, పురోగమనానికి చైతన్యం ప్రధాన సాధనమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ జానపద కళలు నిర్వీర్యమవుతున్నాయని, మానవ సంబంధాలు మరియు సాంప్రదాయ జీవన విధానాలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జానపద కళలను పరిరక్షించేందుకు కళాకారులకు పెన్షన్, ఇళ్లు, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, గుర్తింపు కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం



కల్పించాలని డిమాండ్ చేశారు. వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఏప్రిల్ 6, 7 తేదీల్లో నల్లగొండ పట్టణంలోని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న ఈ మహాసభలను అభ్యుదయవాదులు, మేధావులు, ప్రజలు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు చిట్టిపాక విజయేందర్, దామర్ల సైదులు, చెట్టుపల్లి వెంకన్న, చెట్టుపల్లి కీర్తన, కోనేటి బిక్షం, చిరుమర్తి లక్ష్మి, కోనేటి స్వరాజ్యం, మరుసు సుక్కమ్మ, మాచర్ల యశోద, చెనగోని శ్రీను తదితర కళాకారులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక జన్మదిన వేడుకలు

**నకిరేకల్, మార్చి 31, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నకిరేకల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నకిరేకల్ పురపాలిక కేంద్రంలోని సంఘం కార్యాలయంలో సామూహిక జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మార్చి నెలలో జన్మించిన సర్వీస్ పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు కె. శంకర్ రెడ్డి, ఎం. శ్రీనివాసులు, వి. నర్సింహా, వి. కృష్ణయ్య, ఎం.డి. బద్రుద్దీన్ తదితరులను సంఘం కార్యవర్గం, సభ్యులు జన్మదిన వేడుకలకు ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించి, వారితో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోతుల రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల మధ్య ఐక్యత, స్నేహబంధాలు బలపడేందుకు ఇలాంటి సామూహిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పెన్షన్ జీవితం ఆనందంగా గడపాలంటే పరస్పర సహకారం, అనుబంధం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా సంఘం ప్రధాన కార్యదర్శి వీరమళ్ల రవీందర్ మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో సభ్యుల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రతి నెల ఇలాంటి వేడుకలను నిర్వహిస్తూ సభ్యుల మధ్య సాన్నిహిత్యం పెంపొందించడమే లక్ష్యమని చెప్పారు. అంతకుముందు ఇటీవల మృతిచెందిన పలువురు విశ్రాంత ఉద్యోగ పెన్షన్ మిత్రులకు నివాళులు అర్పించి వారితో ఉన్నా అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఈ వేడుకలకు హాజరైన వారికి కొత్త వీరారెడ్డి, రాధమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్త శంకర్ రెడ్డి సుగుణ దంపతులు భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు కె. రాంరెడ్డి, బి. నర్సింహారెడ్డి, కె. రామచొక్కం, గౌరవ అధ్యక్షులు వంటల రామలింగం, కోశాధికారి చిక్కు రవీందర్, ఉపాధ్యక్షులు పోతుల వెంకట్ నారాయణ, పూజర్ల ఉత్తరమ్మ, ఆర్గనైజింగ్ కార్యదర్శి పానుగంటి అంజయ్య, ప్రచార కార్యదర్శి శివకోటి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త,**

ఉపాధ్యాయ వృత్తిలో క్రమశిక్షణ, నిబద్ధతతో పాఠశాల ప్రగతికి, విద్యార్థుల అభివృద్ధికి అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు కొడారి రాణి పదవీ విరమణ సందర్భంగా నిర్వహించిన సన్మాన మహోత్స వానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశానికి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించే గొప్ప బాధ్యత ఉపాధ్యాయులదని, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేలా చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని ఆయన పేర్కొన్నారు. పిఆర్టియు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ మాట్లాడుతూ రాణి మేడమ్ సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రానికి సంఘం కట్టుబడి పనిచేస్తుందని, ఏప్రిల్ 9వ తేదీ వరకు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఆర్థిక ప్రయోజనాల సాధనకు కృషి



చేస్తున్నామని తెలిపారు. అలాగే టెట్‌లో అర్హత మార్కుల తగ్గింపుపై త్వరలోనే ఉత్తర్వులు వెలువడనున్నట్లు పేర్కొన్నారు. సన్మాన గ్రహీత శ్రీమతి కొడారి రాణి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి తనకు ఎంతో సంతృప్తి నిచ్చిందని, విద్యార్థులకు విద్యను అందించే అవకాశం లభించడం గొప్ప అదృష్టమని అన్నారు. తనకు లభించిన ఈ అవకాశం తన జీవితంలో ఎప్పటికీ మరువలేనిదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దోరేపల్లి పద్మావతి, పిఆర్టియు మండల అధ్యక్షులు నిమ్మనగోటి వెంకటరమణ, యుటిఎఫ్ నాయకులు మురళి, సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు, పంతంగి విటల్ కుమార్, కనకయ్య, సమ్మెట తిరుమలేష్ గౌడ్, చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం

## పిఆర్టీయు నేత సుంకరి బిక్షంగౌడ్

**కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త,** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమని పిఆర్టీయు టియస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ అన్నారు. ఈమేరకు మంగళవారం కట్టంగూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పలు ఉపాధ్యాయ సమస్యలపై స్పందించారు. సంతోషంగా రిటైర్ కావలసిన ఉద్యోగ ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉదాసీనత వల్ల రిటైర్మెంట్ అంటేనే భయపడిపోతున్నారన్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు రాకపోవడం వల్ల కొంతమంది ఉపాధ్యాయులు బలవన్మరణాలకు సైతం పాల్పడ్డారని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అనేవి ప్రభుత్వం దయతో ఇచ్చే నజరాణాలు కాదు అనీ... ఉద్యోగుల కష్టార్జితం అన్నారు. పిఆర్సీ కమిటీని ఎన్నిసార్లు వాయిదా వేస్తారు?? డిఏ ల మీద డిఏలు పోగుపడుతుంటే... ఇంకా ఎంతకాలమో ఎదురుచూసేది లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి సానుకూల చర్యలు తీసుకోకపోతే సోదర సంఘాలను సంఘటితం చేసి రాష్ట్రస్థాయి ఉద్యమాలు చేపడతామని, ఆఖరికి ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు నిమ్మనగోటి వెంకటరమణ, సమ్మెట తిరుమలేష్ గౌడ్, నీలా కనకయ్య, చింతకాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






# గాలికుంటు వ్యాధి టీకాలతో పశువులను సంరక్షించుకోవాలి



**చిట్యాల రూరల్, మార్చి 31, ప్రభాతవార్త :** గాలికుంటు వ్యాధి టీకాలతో పశువులను సంరక్షించుకోవడం ప్రతి రైతు బాధ్యత అని సర్పంచ్ కట్ట ఆశయ్య అన్నారు. చిట్యాల మండలంలోని బొంగోనిచెర్వు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పశువులు, గేదెలకు వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ శ్రీనివాస రావుతో కలిసి ఆయన టీకాలు వేసి మాట్లాడారు. మూగజీవాలకు వచ్చే ప్రాణాంతక వ్యాధులను సకాలంలో నివారించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పశువులకు వచ్చే వ్యాధులను అరికట్టడంలో గాలికుంటు టీకాలు కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామంలోని ప్రతి పశుపోషకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సబార్డినేటర్ వెంకన్న, ఉపసర్పంచ్ సామిడి సాయికృష్ణ, వార్డు సభ్యుడు గుండమల్ల భిక్షపతి, రైతు సామిడి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హేట్ స్పీచ్ బిల్లుపై వివాదం

## : తెలంగాణ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నేత తీవ్ర విమర్శలు"

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 31** తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన "హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నిరోధక బిల్లు"పై రాజకీయ వర్గాల్లో చర్చలు ముదురుతున్నాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ బి ఆర్ ఎస్ సోషల్ మీడియా విభాగానికి చెందిన బొడిగె భరత్ గౌడ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం విడుదల చేసిన తన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఈ బిల్లు కేవలం హేట్ స్పీచ్‌ను అరికట్టడానికే కాకుండా, ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, సోషల్ మీడియా కార్యకర్తలు మరియు సామాజిక ఉద్యమ కారులను లక్ష్యంగా చేసుకునే సాధనంగా మారే అవకాశం ఉందని అన్నారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. హేట్ స్పీచ్‌ను నియంత్రించేందుకు ఇప్పటికే దేశంలో అనేక చట్టాలు అమల్లో ఉన్నాయని, అలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఈ బిల్లును తీసుకురావాల్సిన అవసరం ఏమిటో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ బిల్లు అమలులోకి వస్తే ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వాన్ని విమర్శించే స్వరాలను అణిచివేయడానికి ఈ బిల్లును ఉపయోగించే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. అందువల్ల, ఈ "హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ నిరోధక బిల్లు"ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా, ఈ బిల్లుపై ఇతర రాజకీయ పార్టీలు, పౌర సమాజ సంస్థల అభిప్రాయాలు కూడా తెలపాలని , అందరూ కలిసి దీనిని వ్యతిరేకించాలని అన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త,** లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ సభ్యుడు జెల్లా అశోక్ అమ్మమ్మ వాలుగొండ సత్తమ్మ జ్ఞాపకార్థం చలివేన్ద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్ ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, సభ్యులు బొడ్డుపల్లి వెంకన్న, ఆకుల సోమేశ్వర్, రాపో లు వెంకటేశ్వర్లు, కడవేరు మల్లికార్జున్, చిట్టిప్రోలు మురళి, బొజ్జ శ్రీను, తదితరులు ఉన్నారు.

# ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక సామాజిక భద్రతకు స్వాలంబనకు భరోసా

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**నల్గొండ టౌన్ మార్చి 31, ప్రభాత వార్త:** ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయా ణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు



రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నా మని అన్నారు. అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని, మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనంద కరమని పేర్కొ న్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులు అందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసు కుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అనం తరం మహాలక్ష్మి ఉచిత బస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ.. ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసు పత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగ పడు తుందని, ఈపథకం కుటుంబాభి వృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.




# టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేపూరి నరసింహ చారి ఎన్నిక

**నల్గొండ టౌన్ మార్చి 31, ప్రభాత వార్త:**



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూని యన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జిల్లా వ్యవసాయ శాఖ కార్యా లయంలో పర్యవేక్షకులుగా పని చేస్తున్న చేపూరి నరసింహ చారి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. హైదరాబాదులో జరిగిన సమావేశం లో తనను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు నరసింహ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. తన ఎన్నికకు సహ కరించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్ లకు మరియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల మురళి, జే.శేఖర్ రెడ్డి లకు టీఎన్జీవోస్ నాయకులకు మరియు ఉద్యోగ మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని, జిల్లా సంఘానికి సపోర్ట్ గా ఉండి కేంద్ర సంఘంతో సమన్వయ పరిచి పనిచేస్తానని తెలియచేశారు.

# షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ సి,ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త .మార్చి 31** మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన ఎస్ సి ,ఎస్ టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్ ,మాని టరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం 1989 లోనే చట్టం తీసుకు వచ్చిందని, అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి . చేస్తుంది ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన ఆకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్ టి విజిలెన్స్ మాని టరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల పై ఆకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదితర అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు .అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ ,ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించా ల్సిన అవసరం ఉంది. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు






జారీ చేస్తామని అయన తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులను నివారించేందుకు గాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ ,ఎస్టీ ల పై దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు . జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు ,మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ ,ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని, గ్రామాలలో కొన్ని కేసులు పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీలలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని ,ఎస్సీ ,ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలి స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు ,డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# దేవరకొండలో "మహాలక్ష్మీ" పథకం విజయోత్సవ కార్యక్రమం

## .ఎమ్మెల్యే బాలునాయక్.




**దేవరకొండ, మార్చి 31,ప్రభాత వార్త :** ప్రజాపాలన ప్రగతి పథం అనే నినాదంతో ప్రారంభించి నమహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించి పది వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా నేడు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ దేవరకొండ వారి ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వారం రోజుల్లోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆర్థిక భారం లేకుండా స్వేచ్ఛగా ప్రయాణిస్తూ, తమ దినందిన అవసరాలను సులభంగా నిర్వహించుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళల సాధికారత దిశగా ఇది ఒక కీలకమైన అడుగు అని, ఈ పథకం వల్ల మహిళల ఆర్థిక స్థితి మెరుగుపడటమే కాకుండా, వారి జీవన ప్రమాణాలు కూడా పెరుగుతున్నాయని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు ప్రయాణించే మహిళలకు ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. ఇకపై కూడా ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని, ప్రతి మహిళ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ప్రయోజనం పొందిన మహిళలను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్, మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, ఆర్.ఎం (ఏం) నల్లగొండ భీంరెడ్డి, డీఎం విజయ కుమారి, వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి, ఆర్టీసీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఇబ్బందులు ఒకవైపు - ఇష్టానుసారం మరోవైపు

**అధికారులు అడ్డగించారు అనుమతులు ఇవ్వరు**

**ఇసుక కొరత గ్రామాల ప్రజల దుస్థితి -ఎడ్ల బండ్లే ఆధారం**

**అడ్డగూడూరు, మార్చి 31 (ప్రభాత వార్త):**

మండల పరిధిలో ఇసుక సమస్య రోజురోజుకీ తీవ్రమవుతూ గ్రామాల మధ్య అసమానతను స్పష్టంగా చూపిస్తోంది. ఒకవైపు ఇసుక లేని గ్రామాలు నిర్మాణ పనుల కోసం నానా ఇబ్బందులు పడుతుండగా, మరోవైపు ఇసుక ఉన్న గ్రామాల్లో నియంత్రణలేమితో ఇష్టానుసారం తవ్వకాలు కొనసాగుతున్నాయి.మండలంలో మొత్తం 17 గ్రామపంచాయతీలు ఉండగా, అందులో కనీసం 5 గ్రామాల్లో ఎలాంటి వాగు లేక తీవ్ర ఇసుక కొరత నెలకొంది. మండల కేంద్రంతో పాటు చౌళ్ళరామారం, బొడ్డుగూడెం, కంచనపేల్లి, గోవిందపురం వంటి గ్రామాల్లో ఇసుక అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్ల నిర్మాణం, ప్రభుత్వ నిర్మాణ మరమ్మత్తులు చేపట్టలేక పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ సరఫరా సక్రమంగా లేకపోవడంతో, ఈ గ్రామాల ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాలవైపు మొగ్గుచూపుతున్నారు. ముఖ్యంగా ఎడ్ల బండ్ల ద్వారా ఇసుక తెప్పించుకునే పరిస్థితి నెలకొంది. దీంతో ఖర్చులు అమాంతం పెరిగి, సామాన్యులకు భారంగా మారింది. మరికొందరు పనులను వాయిదా వేసుకుంటున్నారు.ఇదే సమయంలో ఇసుక ఉన్న గ్రామాల్లో మాత్రం ఎలాంటి ప్రభుత్వ పన్నులు చెల్లించకుండా, అనుమతులు లేకుండా జెసిబిలతో తవ్వకాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పునాది పనుల్లో మట్టికి బదులు ఇసుకనే వినియోగిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వ పనులకే అక్రమంగా ఇసుక వినియోగం జరుగుతుండడం గమనార్హం. ఇసుక కలిగిన ఓ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఇసుక తరలించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ను వినియోగించినట్లు సమాచారం.



అదే ఇసుక లేని గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఇసుక తరలిస్తున్న ఇసుక కలిగిన గ్రామాల ప్రవేట్ ట్రాక్టర్లను అనుమతుల పేరుతో కేసు నమోదు చేసిన సంఘటన ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఇది అధికారుల పర్యవేక్షణ పై సందేహాలు కలిగిస్తోంది.అక్రమ తవ్వకాలను అధికారులు అడ్డగించారు. ఇసుక లేని గ్రామాలకు ఇసుక అందించేందుకు అనుమతులు ఇవ్వరు. దీంతో ఇసుక లేని గ్రామాల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలగడమే ఈ నేపథ్యంలో ఇసుక ఉన్న గ్రామాల్లో కచ్చితంగా ప్రభుత్వ అనుమతులు, పన్నులు అమలు చేయడంతో పాటు, ఇసుక కొరత ఉన్న 5 గ్రామాలకు సమానంగా సరఫరా చేసే ప్రత్యేక ప్రణాళిక అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.మొత్తానికి, అడ్డగూడూరు మండలంలో"ఇసుక లేని గ్రామాల ఇబ్బందులు – ఇసుక ఉన్న గ్రామాల ఇష్టానుసారం" అనే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. సమతుల్య విధానాలు, కఠిన అమలు ఉంటేనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




## రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలి

**రామన్నపేట మార్చి 31 ప్రభాతవార్త**



రాష్ట్రంలో నియోజకవర్గాల పునరుద్ధరణ లో భాగంగా రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని బిజెపి సీనియర్ నాయకులు నకరికంటి మొగులయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామన్నపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలతోపాటు ప్రైవేటు విద్యాసంస్థలు ఉన్నాయని, ఈ విషయంపై రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టి సారించి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని మొగులయ్య కోరారు. ఈ విషయంపై త్వరలో ఢిల్లీ కి వెళ్లి కేంద్ర మంత్రులను కలువునున్నట్లు ఆయన తెలిపారు.

# వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కార్

**రామన్నపేట, మార్చి 31 ప్రభాతవార్త**

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కబంద హస్తాల్లో బందీగా చేసి రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై మహిళా రైతులు ఉద్యమించాలని మాజీ ఎమ్మెల్యే, రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం స్థానిక జేపీ గార్డెన్ లో తెలంగాణ రైతు సంఘం మహిళా రైతుల రాష్ట్ర సదస్సు ను ప్రారంభించారు. ఈ విద్యుత్ సవరణ చట్టం ద్వారా రైతులు ఇప్పటివరకు పొందే సబ్సిడీలు ఎత్తివేసే ప్రమాదం ఉందని, వ్యవసాయ రంగానికి బడ్జెట్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని, కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వ్యవసాయానికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు అరిబండి ప్రసాద్, బొంతల చంద్రారెడ్డి, కందాల ప్రమీల,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ రెడ్డి,మాటూరి బాలరాజు, బొంతు రాంబాబు, వీటి




వెంకటేశ్వర్లు, చీరిక అలివేలు, శీలం పకీరమ్మ,రంజిత బూరుగు కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్, ప్రజాసంఘాల నాయకులు జల్లెల పెంటయ్య బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్ బల్గూరి అంజయ్య, కందుల హనుమంతు,గాదె నరేందర్,గంటెపాక శివకుమార్,పుట్టల ఉదయ్ కుమార్, మునికుంట్ల లెనిన్, నాగటి ఉపేందర్, వేముల సైదులు,శానకొండ వెంకటేశ్వర్లు మేడి ముకుంద, జంపాల అండాలు,పొడిగి రజిత, ఎర్ర సుమలత తదితరులు పాల్గొన్నారు

## చౌళ్ళరామారంలో పౌర హక్కుల దినోత్సవం

**అడ్డగూడూరు, మార్చి 31 (ప్రభాతవార్త)**



:మండల పరిధిలోని చౌళ్ళరామారం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని మంగళవారం ఎస్సీ కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అనంతరం అర్హులైన వారు కుల ధృవీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని సూచించారు. అలాగే ఎస్సీ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అర్హులైన పలువురికి పెన్షన్ అందడం లేదని కూడా అధికారులు దృష్టికి తీసుకువచ్చి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుల రేణుక కిరణ్, ఆర్ఐ ఉపేందర్, జీపీఓ నరసింహ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం తీసుకురావడమే లక్ష్యం

**గుండాల మార్చి 31 ప్రభాతవార్త :**

మండలంలోని వస్తాకొండూర్ గ్రామంలో 2026-27 విద్యా సంవత్సరానికి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలను పెంచడం, ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లే ధోరణిని తగ్గించడం లక్ష ్యంగా గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలకంటి నర్సిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు ఇతర విద్యాసంస్థలకు వెళ్లడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం అవసరమైన ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నందున విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనే చేరాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంపాల రాజు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ తరగతులు



లేకపోవడం వల్ల చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రీప్రైమరీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టే దిశగా చర్యలు తీసుకుంటోందని, మన గ్రామంలో కూడా ఆ విధానాన్ని అమలు చేయడానికి గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ మాజీ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, విద్యావంతులు, మాజీ విద్యా వాలంటీర్ వీరమల్ల సోమన్న మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్న నిపుణ ఉపాధ్యాయులు ఉన్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుష రాములు, ఉపాధ్యాయులు దార శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు పద్మ, రమ, రాజమణి, వీఓఏ సునీత, ఆశా కార్యకర్త రజిత, బీఎల్ఓ రాజు, ఎస్. రాజు, గనగాని వెంకన్న, సోమనారి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

**ఆత్మకూర్ ఎం మార్చి 31 ప్రభాతవార్త.**

మండలంలో ఐకెపి సెంటర్లలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం పోసిన కుప్పలను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. మంగళవారం నాడు తుక్కాపూర్ గ్రామంలో సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ లో ఉన్న వరికుప్పలు పోసి వారమైన ఇంతవరకు కొనుగోలు చేయకపోవడం శోచనీయమని ఆయన ఎద్దేవా చేశారు సహకార సంఘాల ద్వారా ఐకెపి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు సుమారు 10 సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని అందులో సంఘ బంధం ఆధ్వర్యంలో మార్కెట్లో ఏర్పాటుచేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు గాలి దుమారంతో వడగండ్ల వాన వర్షాలు రావడంతో వాళ్ల ధాన్యం కొట్టుక పోకుండా జాగ్రత్తలు తీసుకుంటే ధాన్యం కొనుగోలు చేస్తే రైతు నష్టపోకుండా ఉంటారని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తే గతంలో చాలామంది రైతులు కల్లాల వద్ద ఓసిన ధాన్యం కొట్టుకపోయి నష్టపోయారని మన ఆవేదన వ్యక్తం చేశారు ఇకపై రైతులు నష్టపోకుండా ఉండాలంటే వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు నాయకులు సోమయ్య సురేందర్ రెడ్డి ఏపూరి మధు శ్రీశైలం క్రాంతికుమార్ నరేష్ అచ్చయ్య బుగ్గ రాములు, మారుపాక అంజయ్య, నాగమ్మ ,నరసింహ, కిష్టయ్య సంఘపాక దేవదాసు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ఆకస్మిక తనిఖీలు

**.అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి.**

**వలిగొండ మార్చి 31 ప్రభాతవార్త :**

: యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకా రెడ్డి వలిగొండ మండలంలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ను, బఫర్ గోదాములను, వాసవి రైస్ మిల్లును తనిఖీలు చేసి స్టాక్ ను, రిజిస్టర్స్ ను పరిశీలించి యాజమాన్యానికి తగు సూచనలు సలహాలు చేశారు. ఆయన వెంట డీఎస్ఓ రోజా రాణి,చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సివిల్ సప్లై డిటి బాలమణి, తాసిల్దార్ దశరథ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం అందించాలి



**మిర్యాలగూడ, మార్చి 31. ప్రభాత వార్త:.**

ఎస్సీ ఎస్టీ బాధితులకు అట్రాసిటీ యాక్ట్ కే సులతోపాటు ఇతర సందర్భాల్లో సామాజిక వివక్షతకు గురైతే పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై తగు చర్యలు తీసుకొని బాధితులకు సత్వ ర న్యాయంతో పాటు పరిహారం అందించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మా నిటరింగ్ కమిటీ సభ్యులు బెజ్జం సాయి(సైదులు) అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ సమావేశ మందిరంలో కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన మొదటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కేటగిరిలతోపాటు ముఖ్యంగా దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో పోలీసులు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. దళిత వాడల్లో మౌలిక సదుపాయాల కల్పన, దళితుల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల్ని చేపట్టాలన్నారు. చట్టాల పై దళితులలో చైతన్యం తీసుకువచ్చి అట్రాసిటీ యాక్ట్ అమలు అనంతరం విచారణ పారదర్శకంగా నిర్వహించి చట్టాలను కఠిన తరంగా అమలు చేసి బాధ్యులపై చర్యలు తీసుకొని బాదితులకు న్యాయం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల వివరాలను తెలుసుకొని పురోగతిని సమీక్షి ంచినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవా ర్ కేసుల వివరాలను తెలియజేస్తూ ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు చట్ట పరిధిలో న్యాయం జరిగేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాల్ని అందజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భాస్కర్ నాయక్, సంకు ధనలక్ష్మి ్మ, ఏ కుల అనిత కుమారి, భీమనపల్లి సైదులు, కర్నాటి కరుణాకర్ రెడ్డి, పాదం అనిల్, బూరుగు శ్రీనివాస్ గౌడ్, డీఎస్పీలు రాజశేఖర్ రాజు, శివరాం రెడ్డి, ఆర్డీవోలు, ఎస్సీ డీడీ శశికళ, సిపిఓ శ్రీనివాస్ నాయక్, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి జీ.వి రమేష్, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్, తదితరులున్నారు

## మిర్యాలగూడ వార్త

### డ్రైవర్ గా ఎంతో సంతృప్తి చెందాను



**మాడుగులపల్లి, మార్చి 31ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( ఆర్టీసీ ) మిర్యాలగూడ డిపో నందు గత 30 సంవత్సరాలుగా, వృత్తి రీత్యా సేవలందించి, మార్చి 31 న, ఉద్యోగ విరమన పొందడం, ప్రయాణికులను, సురక్షి తంగా గమ్య స్థానాలకు చేర్చడం ఎంతో సంతృప్తి నిచ్చిందని ఆర్టీసీ డ్రైవర్ పల్లా నాగేశ్వరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు తోటి మిత్రులు అంకెపాక కోటి రెడ్డి, చిట్యాల రమేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నర్సి రెడ్డి, గాలి వీరాస్వామి,శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# మహాలక్ష్మి పథకం లో మిర్యాలగూడ డి పో టాప్

**మిర్యాలగూడ, మార్చి 31. ప్రభాతవార్త:.**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం మహాలక్షి ్మ పథకం అమలులో మిర్యాలగూడ డిపో ఉన్నతస్థానంలో నిలిచిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్) అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్షి ్మ పథకం అమల్లో భాగంగా ఆర్టీసీ సిబ్బంది సేవలను కొనియాడుతు మహిళా ప్రయాణికులకు సహకార సంఘం మహిళలను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని, అందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు తదితరములలో వారికి ప్రాధాన్యత కల్పించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలకుఉచిత ప్రయాణం కల్పించి 10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆ దా చేసిందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ ని దృష్టిలో పెట్టుకొని అర్థ శతాబ్దక్రి తం నిర్మించిన



మిర్యాలగూడ బస్టాండ్ ను ఆధునికరించడమా? అన్ని హంగు లతో నూతన బస్టాండ్ ను ఏర్పాటు చేయడమా అనే అంశాన్ని పరిశీలించి అందుకు అవసరమైన అంచనాలు రూపొందించి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, ఆర్టీసీ డిఎం రామ్మోహన్ రెడ్డి, ఆర్టీసీ సీఐ భారతి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ జావిద్, ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, ప్రయాణికులు తదితరులున్నారు

# పశువులకు ఉచిత టీకాలు

**మాడుగులపల్లి, మార్చి 31ప్రభాతవార్త**



కుక్కడం లో పశువులకు, ఉచిత గాలికుంటు వ్యాధి నివారణకు, ఉచిత టీకాలు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు,దాదాపు 60 పశువులకు టీకాలు వేసినట్లు మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం లోజిల్లా జాయింట్ డైరెక్టర్ రమేష్, సహాయ సంచాలకులు, జూలకంటి రంగా రెడ్డి,గ్రామ సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్, రామ చంద్ర రెడ్డిగోపాల మిత్ర, రైతులు ,రైతులు తదితరులున్నారు.

## తన ఎదుగుదల చూసి ఓర్వలేక ఆరోపణలు

**.అన్ని రకాల అనుమతులతోనే వ్యాపారం : గోపీనాథ్**

**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త**

బియ్యం వ్యాపారంలో తన ఎదుగుదల చూసి ఓర్వలేని కొందరు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆదిత్య రైస్ ఎంటర్ప్రైజెస్ నిర్వాహకుడు చీదెళ్ళ గోపీనాథ్ పేర్కొన్నారు. కొద్ది రోజులుగా తనపై వస్తున్న ఆరోపణలకు మంగళవారం ఆయన మీడియా ముఖంగా వివరణ ఇచ్చారు. తాను ఆదిత్య రైస్ ఎంటర్ప్రైజెస్ పేరుతో బియ్యం బ్రాండ్లు రిజిస్ట్రేషన్లు చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం చేస్తున్నానని, ఎక్కడ ఎలాంటి అక్రమాలకు పాల్పడ లేదన్నారు. జీఆర్సీ ఒరిజినల్ 2016 పేరుతో నా సొంత బ్రాండ్ ట్రేడ్ మార్క్ లైసెన్స్, ఎఫ్ ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక వ్యాపారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎక్స్ పోర్ట్ చేస్తున్నట్లు పేర్కొన్న గోపినాథ్, జీ టీఎస్, జీఆర్సీ బ్రాండ్ బస్తాల తేడాను గుర్తించాలని కోరారు. 30 ఏళ్లుగా బియ్యం వ్యాపారం చేస్తూ ఎదుగుతున్న తనపై అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటానన్నారు.

## శ్రీ మహాలక్ష్మి యాగంలో. ప్రత్యేక పూజలు

**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో శ్రీ మహాలక్షి ్మ యాగం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిం స్తున్నారు. ౯ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ,వైస్ చైర్మన్ గుడిపాటి శిరీషనవీన్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి వారి దర్శనం చేసుకుని ఆశీస్సులు పొందారు.భక్తుల కోలాహలం మధ్య ఈ యాగం పట్టణంలో ఒక ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపిందన్నారు. యాగ మహోత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్,డాక్టర్ బండారు కుశలయ్య, మిల్లర్స్ కోశాధికారి గందె రాము, భక్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీసీ బాలికల గురుకుల పాఠశాలపై నిఘా పెంచాలి



**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త :**

దామరచర్ల బిసి బాలికల గురుకుల పాఠశాల నిర్వాహకుల పై నిఘా పెంచాలని టీ ఆర్ ఎస్ వీ రాష్ట్ర నాయకులు ఎండి షోయబ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. పాఠశాల సిబ్బంది విద్యార్థినుల పట్ల అమానవీయ ప్రవర్తన మెనూ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## దరఖాస్తుల గడువు పెంపు

**మిర్యాలగూడ, మార్చి 31. ప్రభాతవార్త:.**



జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పథకాలలో లబ్ధి పొందేందుకు ఆహ్వానిస్తున్న దరఖా స్తులు గడువు ను ఈనెల 8 వరకు పొడగించినట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ 20252026 ఆర్థిక సంవత్సరంలో వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రాయితీతో కూడిన యూనిట్లను అందించేందుకు నిర్ణీత పోర్టల్ ద్వారా అంతర్జాల దరఖాస్తుల సమర్పణకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినందుకు అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు

# అధికారులకు తెలిసే తప్పిదాల

**మాడుగులపల్లి, మార్చి 31ప్రభాత వార్త**



మండలంలోని గజలా పురం గ్రామంలో, నిర్మాణం చేస్తున్న సీ సీ రోడ్ల లో, ఇసుకకు బదులు, డస్ట్ వాడకం జరుగుతుందని, కాంట్రాక్టర్ నిరక్ష ్యంల్ల వహిస్తున్నారని,ఈ విషయం పై అధికారులు, పంచాయతీ ఏ ఈ లకు తెలిసిన తెలియనట్టు వ్యవహరించడం గమనార్హం,నాన్యత లోపం తో సీసీ నిర్మాణం చేపట్టడం వలన, వెంటనే రోడ్లు గుంతలు పడే అవకాశం ఉందని, అధికారులు ఇకనైనా, నాన్యత ప్రమాణాలపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# 38.44 కోట్ల అంచనా బడ్జెట్ మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులకు నిధులు

మున్సిపల్ చైర్మన్ వెంకటరెడ్డి




**నేరేడుచర్ల మార్చి 31 ప్రభాత వార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ 202627 సంవత్సరానికి 38.44 కోట్ల రూపాయల అంచనా బడ్జెట్ ను ప్రవేశ పెట్టగా నేరేడుచర్ల మున్సిపల్ పాలకవర్గంఏకగ్రీవంగాఆమోదించింది, మంగళవారం నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో మునిసిపల్ బడ్జెట్ అంచనాలు 202627 మరియు 202526 సవరించిన అంచనా బడ్జెట్ పై చైర్మన్ కొణతం చిన వెంకటరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. నేరేడుచర్ల పురపాలక సొంత ఆదాయం రూ 4.64 కోట్లు, ప్రభుత్వం నిధులు 33.71 కోట్లు మొత్తం 38.44 కోట్లు ఇందులో ఖర్చులు సిబ్బంది జీతాలు రూ.1.13 కోట్లు, పారిశుధ్యానికి రూ 1.09 కోట్లు, విద్యుత్తు చార్జీలు క్రింద రూ 0.61 కోట్లు, హరితహారం 10 శాతం నిధుల క్రింద 0.57 కోట్లు, పరిపాలన, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ క్రింద రూ. 1.25 కోట్లు, విలీన ప్రాంతాలు, స్లమ్ ఏరియాలో మైనారిటీ నివాస ప్రాంతాల అభివృద్ధికి 0.04 కోట్లు, వివిధ అభివృద్ధి పనుల క్రింద రూ 33.75 కోట్లు, మునిసిపల్ వ్యయాల క్రింద 38.44 కోట్లు గా అంచనా వేయడం జరిగిందని మున్సిపల్ కార్యాలయ ఏఈఈ స్వాతి సభలో వెల్లడించారు. సభ ఆమోదం కోరుతూ చైర్మన్ వెంకటరెడ్డి ప్రతిపాదన చేయగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్



మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఆయా అవార్డుల్లో పనులపై వార్డు కౌన్సిలర్లతో సమీక్షా సమావేశం జరిపిన అనంతరం ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయింపు జరుగుతుందని పారదర్శకంగా పనులు చేపడుతామన్నారు. గత పాలకవర్గం చేపట్టిన పనులు, ఖర్చుల ఆధారంగా మున్సిపల్ బడ్జెట్ అంచనా వేశారని అప్పటి ఖర్చులలో స్పష్టత లేదని ఏ వార్డులో ఏ పనులకు ఎంత ఖర్చు చేశారో పూర్తి వివరాలు వెల్లడించాలని, 10 నెలలో వాహనాల డీజిల్ కు 24 లక్షలు ఖర్చు చేశారని, జెసిబికి అధిక నిధులు వెచ్చించారని వార్డుల వారీగా వివరించాలని మూడవ వార్డ్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి సభలో డిమాండ్ చేయగా గతంలో జరిగిన ఖర్చుల వివరాలను20192025 సంవత్సరం లో ఖర్చులు, పనుల వివరాలను మరోసారి నిర్వహించే సర్వసభ్య సమావేశంలో సభ్యులకు వివరాలు వెల్లడించాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు ను చైర్మన్ చిన వెంకటరెడ్డి ఆదేశించారు. గత పాలకవర్గంలో ఏమైనా అవకతవకలు జరిగి నిధులు దుర్వినియోగం అయితే రికవరీ చేయాలని 7వ వార్డు కౌన్సిలర్ తాళ్ళ లావణ్య సభలో డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు యారవ లక్ష్మి , కొణతం మంజుల, నన్నెపంగ శ్రీనివాస్, వాసా జ్యోతి , ఇంజమూరి శ్రీకాంత్, ఇంజమూరి వెంకటమ్మ, షేక్ షాహీన్, మహమ్మద్ అబ్దుల్ కలీం ,బొలిశెట్టి లక్ష్మయ్య,అర్రూరి విజయలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ షేక్ యాకుబ్ పాషా, జె ఏ ఓ శారద, టీపీఎస్ కె.అంజయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దడానికి పాలకవర్గం కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**హుజూర్ నగర్ టౌన్, మార్చి 31, ప్రభాత వార్త :** ప్రజల ద్వారా ఎన్నికైన హుజూర్ నగర్ మున్సిపాలిటీ నూతన పాలకవర్గం మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చి దిద్దడానికి సమిష్టిగా కృషి చేయా లని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. మంగళవారం హుజుర్ నగర్ మున్సిపాలిటి 2026 2027 అంచనా బడ్జెట్ పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ మున్సిపల్ నిధులను సక్రమంగా వినియోగించి అభివృద్ధి పనులు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. మున్సిపాలిటీ 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.33 కోట్లతో బడ్జెట్ రూపొందించడం జరిగిందని వివరించారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేసుకు నేందుకు పాలక వర్గం కృషి చేయాలన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను ప్రణాళికా బద్ధంగా, దశలవారీగా పరి ష్కరించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని అభివృద్ధి వైపు పయనించాలని కోరారు ప్రాధాన్యత అంశాలైన త్రాగు నీరు పారిశుద్ధం, అంతర్గత రోడ్లకు సంబంధించిన పనుల కోసం ప్రత్యేక గ్రాంట్ల నిధులను వినియోగించు కొ ని సకాలంలో పూర్తి చేసుకోవాలని అన్నారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా పాలక వర్గం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నా రు. రామస్వామి గుట్ట వద్ద నిర్మి స్తున్న మోడల్ కాలనీలో పట్టణంలో నిరుపేద లు అర్హులైన లబ్ధిదారు లను ఎంపిక చేయాలని ఆర్డిఓకు సూచించారు. వార్డుల లోని ముఖ్య మైన ప్రదేశాలలో వీధిలైట్లు ఏర్పా టు చేస్తే రాత్రివేళ ల్లో మహిళకు భద్రత మహిళలకు స్థానికులకు భద్రత కల్పించినట్లు అవుతుందని ఈ దిశగా ఆలోచన చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్య క్రమాన్ని మున్సిపాలిటీలలో సమర్థ వంతంగా అమలు చేసి నిర్వహించాలని కోరారు. పరిసరాలు పరి శుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యం గా ఉంటా రని తెలిపారు. ప్రజా ప్రతి నిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొల గింపు, డ్రైనేజీలు రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్య క్రమాలను చేపట్టాలని తెలిపారు. ఈ సమా వేశంలో ఆర్డిఓ వి.శ్రీనివాసు లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు కమిషనర్ బి. శ్రీనివాస్, తహసిల్దార్ బండ కవిత, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పరిశీలన

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 31, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫణిగిరి రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరా లలో నిర్మిస్తున్న 2,160 సింగిల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీ పనులను మంగ ళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారుల ను కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ మోడల్ కాలనీ ని పనులు పూర్తి కాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మోడల్ కాల నీ అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి అన్ని పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదే శించారు. మోడల్ కాలనీ లబ్ధి దా రుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పార దర్శకంగా ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అవినీతికి పాల్పడితే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో వి.శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, తహసిల్దార్ కవిత, ఇతర సంబంధి త అధికారులు పాల్గొన్నారు






# వైభవంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు మార్చి 31 ప్రభాతవార్త:**

స్థానికశ్రీపంచముఖఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయాలలో మంగళవారం సందర్భముగా హనుమాన్చాలిసా పారాయణములు, తమల పాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవా చార్యులు, భట్టర్ శేషుతో పాటు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ ఎన్నిక

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 31, ప్రభాతవార్త :**

హుజూర్ నగర్ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సమావేశం పట్టణంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భం గా నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ గౌరవ అధ్యక్షుడిగా ఆవుల పాటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడిగా ఆవులపాటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడిగా పిల్లుట్ల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా సుంకరి ఉపేందర్, కోశాధికారిగా పిల్లుట్ల వెంకటేశ్వర్లు ను మరో 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నా రు.

# పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త**



గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అరిబండి భవన్ గ్రామ పంచాయతీ కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించడంతో పాటు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రమాద భీమా కల్పించాలని, నెల నెలా జీతాలు బ్యాంక్ అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, సీపీఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, ఎస్ఎఫ్ఐ జిలాల కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్, కార్మికులు కొమ్మెర రాజు, బొన్నలగడ్డ నాగరాజు, బెజ్జం శ్రీను, పోతురాజు సైదులు, నమ్మ సంపతి, రాధా తదితరులు పాల్గొన్నారు

# నేడు అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక అభిషేకాలు



**నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏప్రిల్ 1 బుధవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వ హిస్తున్నట్లు ఆలయ కమిటీ మంగళవారం తెలిపారు. హరిహర పుత్ర అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా దేవాలయంలో మూల విరాట్ కు ఉధయం 6 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించు కోవాలని కోరారు.

# దేశరక్షణ లో తొలి అడుగు ఎన్ సి సి..



**ఆలేరు మార్చి 31 ప్రభాతవార్త :**

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, దేశ రక్షణలో తొలి అడుగు ఎన్ సి సి నే అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. ఆలేరులో జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 202627 సంవత్సరానికి గాను మంగళవారం పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బా టలవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్, శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు. అంతేకాకుండా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 67 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 49 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు ఇన్స్ట్రక్టర్ అజీమ్ అలీ, హావల్దార్ ఉద్ధవ్ తాన్ శెట్టి, ఉపాధ్యాయ బృందం, కాడెట్లు వినయ్ మనోజ్, సంజయ్, రిత్విక్, వరుణ్, రేచల్, భార్గవి, భవాని తదితరులు పాల్గొన్నారు.




## చేనేత, పవర్లూమ్ సహకార సంఘాల్లో సభ్యత్వం కల్పించాలి

**రాజాపేట, మార్చి 31 ప్రభాతవార్త**

చేనేత, పవర్లూమ్ సహకార సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమవుతున్న సమయంలో, ఇదివరకు సంఘాలలో సభ్యత్వం లేని అర్హులైన చేనేత, పవర్లూమ్ కార్మికులకు సంఘాలలో కొత్తగా సభ్యత్వానికి అవకాశం ఇవ్వాలని శ్రీ భక్త మార్కండేయ రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం రాజపేటలో మాట్లాడారు. సంఘాలలో సభ్యత్వం లేని కార్మికులకు సహకార సంఘాల ద్వారా వచ్చే ప్రభుత్వ ప్రయోజనాలు, లాభాలు కానీ ఏమీ ఉండవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎందుకంటే రాష్ట్రంలో 2013 నుంచి ఇప్పటివరకు సహకార సంఘాలకు ఎన్నికలు జరగలేదు. 13 సంవత్సరాలు గడిచింది కాబట్టి సంఘాలలో కొత్త సభ్యత్వం గురించి రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది చేనేత, పవర్లూమ్ కార్మికులు ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వము ఇప్పటికైనా కార్మికులకు అన్యాయం జరగకుండా చూడాలని ఆయన కోరారు. కార్మికులకు సంఘాలలో సభ్యత్వం లేని వారికి సభ్యత్వం ఇచ్చిన తర్వాత ఎన్నికలకు పోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

## బదిలీ పై వెళ్లిన ఉద్యోగుల ను వారి స్వస్థలాల కు వచ్చేలా జీవో తేవాలని ప్రభుత్వానికి లేఖ రాసిన యాదాద్రి ఈఓ భవాని శంకర్

**యాదగిరిగుట్ట మార్చ్ 31, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానంలో స్థానికంగా






ఉండి గతంలో ఈ దేవస్థానంలో పనిచేసిన ఉద్యోగులను తిరిగి యాద గిరిగుట్ట దేవస్థానానికి బదిలీ చేయాలని కోరుతూ దేవస్థా నం ఈవో భవాని శంకర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కీ ఒక లేఖ రాశారు. దేవస్థానం ఈవో రాసిన లేఖపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే గతంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక ఆలయంలో పనిచేసే ఉద్యోగులు స్థిరంగా ఐదు సంవత్సరాలకు పైబడి ఉద్యోగం చేస్తే అవినీతి మయంగా మారే అవకాశం ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి ఇలా ఒకే చోట ఐదు సంవత్సరాలు పైబడి పని చేసిన దేవస్థానం ఉద్యోగుల ను బదిలీ చేయడం జరిగింది. అయితే ఇప్పుడు యాదగిరి గుట్ట డీఈఓ బదిలీ కారణంగా ప్రత్యేకమైన ఈ జీవో తేవడం ఇప్పుడు తేవడం ఎందుకు అంటూ పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయంపై స్థానిక రాజకీయ నాయకులు మండిపడుతు న్నారు.

అంతేకాకుండా ప్రత్యేకంగా ఇప్పుడు ఒకే ఆలయానికి ఇటువంటి జీవోను ప్రభుత్వం ఇస్తే తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాలకు ఇవ్వాల్సి ఉంటుందని కొందరు రాజకీయ నేతలు విమర్శిస్తున్నారు.ఇలా ఈ విధంగా ఒక్కో ఆలయానికి ఒక్కో విధంగా జీవోను ఇస్తూ పోవడం కుదరదని కొట్టిపారే స్తున్నారు. ఎందుకంటే యాదగిరిగుట్ట దేవస్థానం నుంచి కొండగట్టు, భద్రాచలం, వేములవాడ, బాసర ఆల యాలకు కూడా ఇటువంటి జీవోలను ఇవ్వాల్సి ఉంటుందని అంటున్నారు. గతంలో ఒకే చోట ఆలయంలో పనిచేసిన ఉద్యోగుల వలన దేవస్థానాలు అవినీతి, అక్రమాలకు నిలయంగా మారకుండా ఉండేందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్య చేపట్టింది. మళ్లీ దాన్ని కప్పిపుచ్చుకోవ దానికి కొత్త జీవోను తీసుకొని వస్తే దేవస్థానాలు మళ్లీ యధా పూర్వకంగా అక్రమాలకు తెలియంగా మారే అవకాశాలు లేకపోలేదు .

అంతేకాకుండా ఇలా బదిలీపై వెళ్లిన ఉద్యోగులను మెడికల్ లీవ్ ల పేరు మీద అక్రమమైన డిప్యూటేషన్లతో పంపించకుండా ఉండే విధంగా ప్రభుత్వం చర్య తీసుకునే దిశగా ఆలోచించాలని కొందరు నిపుణులు,రాజకీయవేత్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దేవస్థానాలలో ఏ అధికారులు బదిలీ అయినా, అధికారుల మీద ఆరోపణలు వచ్చిన వాటిని పక్కకు తప్పుకునే విధంగా ఆలయ అర్చకులు పైరవీలు చేయడం రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయడం పరిపాటిగా మారింది ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఆలయ అర్చకులను సైతం ఇతర దేవాలయాలకు బదిలీ చేయాలని స్థానిక రాజకీయ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఆలయాలలో అర్చకుల వ్యవహారం పక్కదారి పట్టే అవకాశం ఉందని అంటున్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**తుర్కపల్లి ,మార్చి 31 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శివరాత్రి లావణ్య జహంగీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించుకోవాలని కోరారు. గ్రామంలో 129 పశువులకు టీకాలను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ శేఖర్ వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శంషుద్దీన్ ,గోపాలమిత్ర బాలేష్, వార్డు సభ్యులు, రైతులు పోతరాజు మహేష్, పోతరాజు గణేష్, గుర్రాల స్వామి పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డికి మంచి బుదిని ప్రసాదించాలని పూజలు



**యాదగిరిగుట్ట మార్చ్ 31, (ప్రభాత వార్త ):**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ బి ఆర్ ఎస్ ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా నాయకులు యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో స్వామి అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు మహిళా నాయకులు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను పట్టించుకోవడం లేదని ,ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రభుత్వం ను ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దోచుకో.... దాచుకో అన్న చందంగా ఉందని మహిళా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి , మాజీ కరీంనగర్ జడ్పీ చైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ రాష్ట్ర మహిళ నాయకులు పాల్గొన్నారు..

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**ఆలేరు, మార్చి 31 (ప్రభాతవార్త):**

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుడు జంపాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలలో ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని, అలాగే నెలకు గౌరవ పెన్షన్ అందిస్తామని అప్పట్లో ఇచ్చిన హామీలను గుర్తుచేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటిపోయినా, ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. అదేవిధంగా జూన్ 2న ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేస్తామని ప్రకటించినా, అది కూడా అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని విడిచిపెట్టి, ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ఆడెపు బాలస్వామి,వడ్డెమాన్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పర్యావరనాన్ని ఎంత గానో రక్షిస్తాయి

**యాదగిరిగుట్ట మార్చ్ 31, (ప్రభాత వార్త ):**



మొక్కలు పర్యావరణ కాలుష్యం నుంచి మానవ జాతిని ఎంతగానో రక్షిస్తా యని దేవస్థానం చైర్మన్ బి, నరసింహా మూర్తి అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, మంగళవారం తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, కమాండంట్ త్రినాథ్ సూచనల మేరకు యాదగిరిగుట్ట గోశాల ఆవరణలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీఎఫ్ విభాగం ఇప్పటికే సంరక్షిస్తున్న గార్డెన్లో జరిగిన ఈ కార్యక్రమానికి దేవస్థాన చైర్మన్ శ్రీ ఎన్.నరసింహామూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎస్పీఎఫ్ విభాగం మొక్కల పెంపకానికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**తుంగతుర్తి . మార్చి 31. ప్రభాతవార్త**

ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉచిత వైద్యం, నెలకు 18 వేల జీతం ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు జయమ్మ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసన ప్రదక్షి ణ చేపట్టినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం తమ సమస్యల ను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. చాలీచాలని వేతనాలతో, కరోనా కష్ట కాలంలో ప్రాణాలను తెగించి ఎంతోమంది రోగులను కాపాడి, జీవితం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద మనసుతో స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేడ్ స్కూల్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సామెల్

**తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఇంటిగ్రేడ్ స్కూల్ పనులను త్వరగా పూర్తిచేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తొండగ్రామంలో నిర్మాణం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేడ్ స్కూల్ నిర్మాణ పనులను 18 నెలల్లో పూర్తిచేయాలని అన్నారు. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందని అన్నారు. తుంగతుర్తి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు, స్థానిక మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 250 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లో నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. తిరుమలగిరి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తామని అన్నారు. రుద్రమ చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని, తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో గోదాముల నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన



చేస్తామని అన్నారు. నాగారం, అడ్డగూడూరు మండలాల్లో పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలకు త్వరలో నిర్మాణాలు చేపడతామని అన్నారు. మద్దిరాల మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు త్వరలో మంజూరు చేయిస్తామని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక మాఫియా, భూమాఫియా, అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అందుకు తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఓటు ద్వారా సరైన బుద్ధి చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తుంగతుర్తి అభివృద్ధి సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, గ్రామ సర్పంచ్ స్వాతి భాస్కర్, దుంపల కృష్ణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

**మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పవు**

**. మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు.**

**సూర్యాపేట, మార్చి 31, ప్రభాతవార్త:**

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు స్థానిక ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రతి ప్రయాణం సురక్షి తంగా గమ్యం చేరాలని , డ్రైవర్బాధ్యతగా,ప్రయాణికులను సురక్షి తంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెళ్లు వారిని గమనిస్తూ ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని తెలిపారు. డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపితే రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని జైలుకు పంపడం, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు, వాహనం నడుపుతున్న వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షి తం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షి తంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

# బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు సభ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త.**

ఏప్రిల్ 14 ల జరిగే బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్స్ కవాతు సభ ను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం తిరుమలగిరి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ వారసులపై జరుగుతున్న దాడులు హత్యలు అత్యాచారాలకు మరియు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ద్వారా రిజర్వేషన్లు ఎత్తేసే కుట్రలు నిరసిస్తూ రాజ్యాంగాన్ని రక్షి ంచుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షి ంచుకుందాం అనే నినాదంతో అంబేద్కర్ వాదులు, ప్రజాస్వామ్యవాదులు, కవులు,మేధావులు, కళాకారులు,విద్యార్థులు బహుజన వాదులు, పెద్ద ఎత్తున తరలివచ్చి సవరణ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ విద్యార్థి జేఏసీ నాయకులు శాగంటి రాములు, కుంభం సతీష్, జుమ్మిలాల్, సుధాకర్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

## అంబేద్కర్ జయంతి సభ పోస్టర్ ఆవిష్కరణ

**తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త.**



తిరుమలగిరి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎర్ర రాంబాబు వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనార్టీ వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. మహిళల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ ఆశయాలతో ఏర్పడిన ఈ పార్టీ, మాయావతి నాయకత్వంలో బహుజన వర్గాల కోసం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఏప్రిల్ 14న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కొత్తగట్టు మల్లన్న, ఈదుల యాదగిరి, యాదగిరి, మధు, ఉపేందర్, కందుకూరి నరేంద్ర, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామెల్

**తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మండలంలోని రాఘవాపురం గ్రామంలో మంగళవారం దుర్గమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పండుగ జాతీయ సంస్కృతికి, సామాజిక సౌహార్ధానికి సంబంధించి ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఈ సందర్భంగా, వారు గ్రామస్తులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు మరియు దేవిని ఆరాధించడం ద్వారా అందరి జీవితాల్లో శాంతి, సఖ్యత ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ చిరంజీవి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిలాల్, కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**నూతనకల్..మార్చి 31 ప్రభాతవార్త...**



అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసరావు ఎస్సై నాగరాజు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని వెంకేపల్లి తాళ్లసింగారం యడవెల్లి గుండ్ల సింగారం గ్రామాల గుండా ప్రవహించే పాలేరు వాగు నుండి ఇసుకను రాత్రి వేళలో అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లు వెళ్లకుండా గాతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై వాల్టా చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కావలసినవారు ఆన్లైన్ బుకింగ్ చేసుకుని అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హసన్ జిపిఓలు హుస్సేన్ నరసింహారావు పోలీస్ సిబ్బంది శ్రీనివాస్ మల్సూర్ లు ఉన్నారు.

## పెన్షన్ వృద్ధులకు దాతృత్వం చాటుకున్న చల్లమల కృష్ణ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 31. ప్రభాతవార్త:.**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చలమల కృష్ణారెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుండి మంగళవారం ఉదయం మునుగోడు వెళ్తున్న చలమల కృష్ణారెడ్డి గ్రామ పంచాయతీ కమ్యూనిటీ హాల్ దగ్గర పెన్షన్ కోసం వేసవి కాలంలో వృద్ధులు ఎండకు కూర్చోని ఇబ్బంది పడుతున్న విషయం లో స్పందించారు. ఎండలో ఉండడంతో చూసి చలించి వెంటనే అక్కడ పెన్షన్ తీసుకునే వృద్ధులకు వేసవి ఎండ తగలకుండా ఆ ప్రాంగణంలో టెంటు వేయించి వాటర్ సౌకర్యాన్ని కల్పించారు. చల్లటి నీటి వసతి కల్పించారు. పెన్షన్ ఇచ్చే



వరకు ఈ యొక్క ప్రాంగణంలో టెంటు ఉంటుందన్నారు, వృద్ధుల పై ఇలాంటి మానవత్వాన్ని చూపించి దాతృత్వం చాటుకున్న చల్లమల్ల కృష్ణారెడ్డికి పెన్షన్ దారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్బర్ ఆలీ, చిలివేరు జున్ను వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## పౌర హక్కుల దినోత్సవ వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 31. ప్రభాతవార్త:.**

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీ ఎల్లమ్మ గుడి వద్ద పౌర హక్కుల దినం సివిల్ రైట్స్ డే నిర్వహించడం జరిగింది. కుల వివక్షత అంటరానితనము సామాజిక అసమానతలు మరియు ఎస్సీ కాలనీలలో అభివృద్ధి సంక్షేమం పై చర్చించడం జరిగింది. దళిత విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించుటకు అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ నుండి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించటం వారికి రక్షణ కల్పించడం జరుగుతుందని . అణగారిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుంది. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందు గుల బాలకృష్ణ , అర్ ఐ జుబేర్, గ్రామ పరిపాలన అధికారి వెంకన్న, ఏ



ఎస్ ఐ మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, సాంఘిక సంక్షేమ వసతి గృహము వార్డెన్ రమాదేవి, గ్రామపంచాయతీ కారోబార్ యాదగిరి, ఎమ్మార్పీఎస్ నాయకులు వలిగొండ యాదయ్య, గుండ మల్ల అశోక్, మందుగుల శ్రీనివాస్, వలిగొండ రాములు, గుండమల్ల బలరాం, మందు, గులగంగయ్య, వలిగొండ శ్రీనివాసులు, గుండమల్ల అంజమ్మ, గుండమల్ల ఇందిరమ్మ, గుండ మల్ల జు పద్మ, వలిగొండ భారతమ్మ , ఏర్పుల నరసమ్మ, ఏర్పుల మమత, ఏర్పుల వెంకన్న, గుండమల స్వరూప, వలిగొండ మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ లేబరేటరీ లో ఘనంగా జాతీయ భద్రత దినోత్సవ వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త:.**

కార్మికుల సంక్షేమం కోసం పరిశ్రమలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని చౌటుప్పల్ డిఎస్పి పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ లోని దివిస్ లాబరేటరీ పరిశ్రమలో 55వ జాతీయ భద్రతా దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం రాత్రి ముగింపు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివిస్ పరిశ్రమలో కార్మికులు ఉద్యోగుల కోసం పరిశ్రమ యాజమాన్యం తీసుకుంటున్న భద్రత చర్యలను పరిశ్రమ అధికారి రామకృష్ణ వివరించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ ఉద్యోగుల భద్రతకు కార్మికులకు భద్రత పై అవగాహన తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ




సందర్భంగా పరిశ్రమ ఉద్యోగులచే ప్రదర్శన, భద్రతా అంశాలపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, జి. హేమంత్ కుమార్, పి. శ్రీనివాసరావు, జీఎం పెండ్యాల సుధాకర్, కే సుబ్బారావు, ఎన్. సాంబశివరావు, ఉమా మహేష్, రంగారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మేఘ హెల్త్ క్యాంపు.

**266 మందికి పరీక్షలు.**

తిరుమలగిరి మార్చి 31 ప్రభాతవార్త.



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరుమలగిరి లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ హెల్త్ క్యాంప్ కు సూర్యాపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు వచ్చి 266 పేషంట్లకు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇచ్చామని తిరుమలగిరి డాక్టర్ మల్లెలవందన తెలిపారు. ఈ హెల్త్ క్యాంపులో తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ సంకేపల్లి రంగనంద రెడ్డి ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉంటే అన్ని పనులు చేసుకోవొచ్చునని ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రోగాల బారిన పడకుండా వెనువెంటనే తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకోవాలని ఆయన సూచించారు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు ఇస్తారని ప్రవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చూయించుకోవాలని ఆయన చెప్పారు

## వేసవిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవా**



వేసవి కాలంలో చాలా మంది ప్రజలు వారి యొక్క ఇంటి డాబాలపైన, ఆరుబయట వరండా లలో కుటుంబ సమేతంగా నిద్రించే వారికి చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ పలు సూచనలు చేశారు. ఆరు బయట నిద్రించే సమయంలో చాలా మంది ఇంటి కి తాళాలు వేయకుండా, డోర్ లు దగ్గరికి వేసి నిద్రిస్తున్నారు, ఇదే ఆదునుగా భావించి దొంగలు ఇండ్లలోకి ప్రవేశించి విలువైన బంగారం,వెండి విలువైన వస్తువులు, మరియు నగదును దొంగతనముగా దోచుకుని వెళుతున్నారు, కొందరు పండుకొని ఉండగా వారి మెడలో నుండి బగరు పూస్తేల త్రాడు ఇతర విలువైన వస్తువూలు దోచుకుని వెళుతున్నారు. అదే విధంగా శుభకార్యాల నిమిత్తం పొరుగు గ్రామాలకు, బందువుల ఇంటికి వెళ్ళు వారు తగు జాగ్రత్తలు తీసుకొగలరు. వీలైతే ప్రతి ఒక్కరూ వారి స్తోమతకు తగ్గ కేమరాలు అమార్చుకోగలని కొందరు. అనుమానాస్పద వ్యక్తులు మీకు కనిపించినచో వెంటనే 100కు డయల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వగలరు. అదే మాదిరిగా ప్రతి గ్రామములో, పట్టణంలోని కాలనివాసులు తప్పకుండ కేమరాలు అమార్చుకోవాలి. వీరితో పాటి చిన్నపాటి షాప్ ల నుండి పెద్ద పెద్ద షాప్ ల వరకు మరియు అన్నీ కంపనీల వారు తప్పనిసరి కేమరాలు అమార్చుకోవాలి, అవి పని చేస్తున్నాయలేదా చూసుకోవాలని ఆయన కోరారు.

# చౌటుప్పల్ వార్త



## వంటగ్యాస్ ను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు

**చౌటుప్పల్, మార్చి 31 ప్రభాత వార్త**



వినియోగానికి ఉపయోగించే వంట గ్యాస్ ను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఎం. రోజా రాణి హెచ్చరించారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలో పలు వాణిజ్య సముదాయాలపై సివిల్ సప్లై డిటి బొక్క బాలమణితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గృహ వినియోగం వినియోగానికి ఉపయోగించే వంట గ్యాస్ ను వాణిజ్య సముదాయాల్లో ఉపయోగించడాన్ని గుర్తించి ఆరు సిలిండర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాణిజ్య సముదాయాల్లో కమర్షియల్ సిలిండర్లను ఉపయోగించాలని, గృహ వినియోగానికి ఉపయోగించే సిలిండర్లను ఉపయోగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా ప్రధమ వార్షికోత్సవ దినోత్సవ వేడుకలు




**మద్దిరాల మార్చి 31ప్రభాత వార్త**

:మండల కేంద్రంలోని రీసో నే న్స్ పాఠశాల ప్రధమ వార్షికోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎస్ఐ వీరన్న పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువు చదివి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు విద్యార్థులు నృత్యాలు చేసి అలరింప చేశారు అనంతరం ముఖ్య అతిధులను సన్మానించి మెమొంటోలను అందజేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శిరం శెట్టి వెంకన్న ప్రిన్సిపాల్ పాల బిందెల శ్రీనివాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హాలియా సీఐ సతీష్ రెడ్డి అన్నారు. మంగళవారం హాలియాలో పోలీసులు ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక డ్రైవ్ ను కఠినంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనర్ డ్రైవింగ్, నిబంధనలకు విరుద్ధమైన నెంబర్ ప్లేట్లు, హెల్మెట్ లేకుండా వాహనాలు



నడపడం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకొని చలాన్లు విధించడంతోపాటు సంబంధిత వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అదేవిధంగా అరేయ్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి సుమారు 100 మందికి రోడ్డు భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్ పై స్పష్టమైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపీచంద్‌ను అభినందించిన ఉపాధ్యాయ బృందం

నేరేడుచర్ల, మార్చి 31 ప్రభాతవార్త




నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మెగా టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ చూపిన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థి టి. గోపీచంద్ ను మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఉపాధ్యాయులు అభి నందించారు. అనంతరం బట్టు మధు మాట్లాడుతూ నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకవీడు మండలాల్లోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన మెగా టాలెంట్ టెస్టులో తృతీయ బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా నగదు బహుమతితో పాటు మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులుఈ సైదులు, రషీద్ ఖాన్, షారి, జానయ్య, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారంతో నిర్మించిన తరగతి గది ప్రారంభం

నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పారుపల్లి అనిల్ కుమార్ తక్కెలపాటి రవీంద్రనాథ్ ఠాగూర్ సహకారంతో ఒక లక్ష 40 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన తరగతి గదిని మంగళ వారం సర్పంచ్ నర్సింగ్ చిన్న సోములు ప్రారంభించారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని కొని యాడారు, పూర్వ విద్యార్థులు ,దాతలు ఇంకా ముందుకు వచ్చిసహకరించినట్లయితే ప్రభుత్వ పాఠ శాలలో నాణ్యమైన విద్య అందించవచ్చున్నారు, అనంతరం దాతలను శాలు వాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు, ఈ కార్య క్రమంలో వల్లంశెట్ల వెంకటేశ్వర్‌రావు వల్లంశెట్ల కోటేశ్వరరావు సుంకరి వెంకటేశ్వర రావు,ఉపాధ్యాయులు రాఘవరెడ్డి గోపయ్య శ్యాంసుందర్రావు అనిల్ కుమార్ సైదులు శ్రీనివాస్ రెడ్డి ఏసు పాదం లింగయ్య సిబ్బంది పాల్గొన్నారు

## రిటైర్డ్ ఉద్యోగులు సమాజ సేవ చేయాలి

**మేళ్ళచెరువు మార్చి 31 ప్రభాతవార్త:** స్థానిక కస్తూరీ వెంకటేశ్వర కళ్యాణ మండపములో మంగళవారం జరిగిన మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి పదవీ విరమణ సన్మానసభలో తహశీల్దార్ నూకల రాజేందర్ రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్‌అలీ, యస్.ఐ. పరమేశ్, సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి, రిటైర్డ్ ఉద్యోగసంఘ నాయకులు కర్నాటి లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు గ్రామాలలో, పట్టణాలలో సేవాకార్యక్రమాలలో పాల్గొనాలని పేద ప్రజలకు సేవలు అందించాలని, పాఠశాలల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి శ్రద్ధచూపాలని, నిరుపేద కుటుంబాలకు, నిరుపేద విద్యార్థులకు అండగా ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాసంక్షేమ పథకాలు నిరుపేదలకు అందటంలో సహాయపడాలని కోరారు. వెంకటరెడ్డి దంపతులను పూల మాలలతో, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సభలో పలు మండలాల యం.ఇ.ఓ.లు సలీంషరీఫ్, చెక్రునాయక్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పలు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పొనగండ్ల నారపరెడ్డి, షేక్ ఫాతీమాబేగం, బాణోతు రాములూనాయక్, సత్తిరెడ్డితో పాటు ఉపాధ్యాయసంఘాల పెద్దలు, అధికసంఖ్యలో ఉపాధ్యాయులు, బంధుమిత్రులు, అన్ని పార్టీల ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నియోజకవర్గ సాధన కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి

ధూళిపాళ ధనుంజయనాయుడు విజ్ఞప్తి

**పాలకీడు మార్చి 31, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టనున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్లను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ నేరేడుచర్ల మండల కేంద్రంలోని జాన్ పహాడ్ రోడ్ లో ఉన్న విశ్వబ్రాహ్మణ సత్రం బిల్డింగులో ఏర్పాటు చేయనున్న సకల జనుల సమావేశాన్ని జయప్రదం చేయాలని సామాజిక కార్యకర్త ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు మంగళ వారం రోజు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రం లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే స్థానిక ఎమ్మెల్యే ఉంటే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ముఖ్యంగా మహంకాళి గుడి వద్ద హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరగాలన్నా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నా,



స్థానిక ఎమ్మెల్యేగా ఎన్నికైన వ్యక్తి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చేస్తారని అందుకు ఉదాహరణ హుజూర్నగర్ శాసన సభ్యుడు నియోజకవర్గం అభివృద్ధి చేసిన విషయాన్ని కళ్లారా గమనిస్తున్నామని ఇది ఎవరిది ఇబ్బంది పెట్టే అంశం కాదని ఈ ప్రాంత అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని చేస్తున్న ఈ కార్యక్రమానికి సకల జనులు హాజరు కావాలని ఆయన కోరారు ఈ ప్రాంతంలో నాయకులు కూడా సృష్టించ బడతారని తెలంగాణ ఏర్పడడం వల్ల ఈ ప్రాంతం శర వేగంగా అభివృద్ధి చెందిందని అలాగే సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం ఏర్పడడం కూడా శుభ సూచికమని ఇక నేరేడుచర్ల కూడా నియోజకవర్గంగా ఏర్పడితే అభివృద్ధి మరింత పరుగులు పెడుతుంది అన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## ఆర్టీసీ బస్ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ బచ్చలకూరి శ్రీను

**గరిడేపల్లి,మార్చి 31, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీనివాస్ గ్రామ ప్రజలను కోరారు.మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు,గ్రామ అభివృద్ధి కమిటీ విన్నపం మేరకు గ్రామస్తుల సౌకర్యార్థం కల్మలచెరువు గ్రామం మీదుగా బస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కలమల చెరువు నుంచి వివిధ ప్రాంతాలు వెళ్లడానికి మిర్యాలగూడ డిపో నుండి మఠంపల్లి వరకు వయా కల్మలచెరువు మీదుగా బస్ సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండు టిప్పులు బస్సు నడుస్తుందని మిర్యాలగూడ డిపో నుండి నేరేడుచర్ల, గరిడేపల్లి, గారకుంట తండా,కల్మలచెరువు, హనుమంతుల గూడెం, యాతవాకిళ్ళ, బిల్ నాయక్ తండ, మఠంపల్లి వరకు రెండుసార్లు ఉదయం, సాయంత్రం బస్సు నడుస్తుందని ఈ అవకాశాన్ని ప్రయాణికులు అందరూ



సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మండలంలోని అత్యధిక జనాభా కలిగి, చుట్టుపక్కల గ్రామాలు, తండాలు కలిగి ఉన్నాయని మేజర్ గ్రామపంచాయతీ అయిన కల్మలచెరువు గ్రామానికి గత కొన్ని ఏండ్లుగా బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. విద్యార్థులు గ్రామస్తులు, వ్యాపారస్తులు సౌకర్యార్థం బస్సు నడుపుతున్నట్లు తెలిపారు. బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నల్గొండ రీజనల్ మేనేజర్ కొనతం జాన్ రెడ్డికి గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నేడు నియోజకవర్గ సాధన సమావేశం

నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త

నేరేడుచర్ల నియోజకవర్గ సాధన కోసం ఏప్రిల్ ఒకటి బుధవారం స్థానిక జాన్ పహాడ్ రోడ్డులోనివిశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త ధూళిపాల ధనుంజయ నాయుడు మంగళవారం తెలిపారు, నియోజకవర్గ సాధన కు నిర్వహించే సకల జనుల సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చిన్ననాటి స్నేహితులు

గరిడేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :



బాధిత స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి చిన్ననాటి తోటి స్నేహితులు అండగా నిలిచి అందరికీ ఆదర్శమయ్యారు. మండల కేంద్రమైన గరిడేపల్లికి చెందిన పిట్ట శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. స్నేహితుడు చనిపోయిన విషయం తెలుసుకొని చనిపోయిన పిట్ట శ్రీనివాస్ చిన్ననాటి స్నేహితులు ఆపదలో ఉన్న వారి కుటుంబానికి అండగా నిలిచారు. తమతోపాటు 1998 99 విద్యా సంవత్సరంలో గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన పిట్ట శ్రీను చనిపోవడంతో అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్నట్లు వారు తెలిపారు. పదవ తరగతి చదివిన చిన్ననాటి స్నేహితులంతా కలిసి 24 వేల రూపాయలను మృతి చెందిన స్నేహితుడి భార్యకు మంగళవారం అందజేశారు. మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు కీసరి నాగయ్య, మావర్ల వెంకటేశ్వర్లు, కానుగు సోమయ్య, పెండెం పెద్ద రాంబాబు, కర్నాటి కవిత, కుక్కునూరు సుజాత, తదితరులు ఉన్నారు.

## ఈనెల 3న హుజూర్ నగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్

**గరిడేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ ప్రాంత ప్రజలందరూ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వర్గీయ కొత్తా కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 3న హుజూర్‌నగర్ టౌన్ హాల్‌లో యశోద హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 4 వేల విలువైన పరీక్షలు ఉచితంగా నిర్వహించడంతో పాటు ఈసిజి, 2డి ఎకో, బీపీ, షుగర్ పరీక్షలు, వైద్యుల సలహాలు మరియు కొంతమందికి ఉచిత మందులు అందించనున్నట్లు పేర్కొన్నారు. హృద్రోగ, ఎముకల, మధుమేహం, మహిళా మరియు సాధారణ వైద్య నిపుణులు సేవలందిస్తారని చెప్పారు. శిబిరానికి హాజరుకావాలనుకునే వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. మార్చి 31 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగింది

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, మార్చి 31, ప్రభాతవార్త;**

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.మంగళవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ.10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించున కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు.ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఆర్డీవో వేణు మాధవ రావు, ఆర్టీసీ డిప్యూటీ అర్ఎం సూచరిత, అడిషనల్ డీఆర్డీవో సురేష్, సూర్యాపేట ఆర్టీసీ డిఎం సునీత, కౌన్సిలర్ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

# బస్సు ప్రయాణం నుంచి పొదుపు దిశగా మహిళల ముందడుగు

**మహిళల ఉచిత బస్సు ప్రయాణంతో రూ.10,012 కోట్ల ఆదా**

**,సాధికారతకు కొత్త దిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మహిళల ఆర్థిక భారం తగ్గిస్తూ స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తున్న మహాలక్ష్మి పథకం విజయోత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్సు నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ పథకం ద్వారా మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లను దాటిన సందర్భంగా ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎ. భాస్కర్ రావు, భువనగిరి పురపాలక సంఘాధ్యక్షురాలు తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, ఉపాధ్యక్షురాలు పోతంశెట్టి మంజుల వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థాధ్యక్షుడు మహ్మద్ అవైస్ చిస్తీ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి, భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎ. భాస్కర్ రావు మాట్లాడుతూ మహిళల స్వేచ్ఛా ప్రయాణం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకోవడంతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలల్లో అందించే ఉచిత సేవలను కూడా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యంగా జిల్లాలో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి మండల మహిళా సమాఖ్యకు ఒక బస్సు కొనుగోలు చేయుటకు సంబంధిత సంస్థ నుంచి అనుమతులు లభించాయని, ఆ బస్సులను రాష్ట్ర రవాణా సంస్థకు అద్దెకు



ఇవ్వడం ద్వారా నెలకు రూ.69,500 చొప్పున మహిళా సమాఖ్య ఖాతాలో జమ అవుతుందని వెల్లడించారు. జిల్లాలో మహిళలకు రూ.611 కోట్ల రుణ లక్ష్యానికి గాను రూ.632 కోట్ల రుణాలు మంజూరు చేయగా, వాటిలో 99 శాతం రుణాలను మహిళలు సకాలంలో చెల్లిస్తున్నారని తెలిపారు. జిల్లా సమాఖ్య కార్యాలయ నిర్మాణం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో పూర్తి దశకు చేరువలో ఉందని పేర్కొన్నారు.భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉచిత ప్రయాణం ద్వారా ఆదా అయ్యే డబ్బును మహిళలు పొదుపుగా మలచుకోవాలని సూచించారు. ప్రతి ప్రయాణానికి అయ్యే ఖర్చును లెక్కించి, ఆ మొత్తాన్ని ప్రత్యేకంగా దాచిపెట్టి భవిష్యత్ అవసరాలకు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి పురపాలక కమిషనర్ కొండల్ రావు, యాదగిరిగుట్ట ప్రాంత రాష్ట్ర రవాణా సంస్థ మేనేజరు సి.హెచ్. మురళీకృష్ణ, పురపాలక సభ్యులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, కార్యదర్శి పల్లవి, ఖజానాదారు అలివేలు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కోట జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం కీలకం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: జిల్లాలో నిర్వహించబడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తి చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమగ్ర సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో ఓటర్ల జాబితా శుద్ధి అత్యంత కీలకమైన ప్రక్రియగా పేర్కొంటూ, దీనిని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ విధానం, అమలు దశలు, క్షేత్రస్థాయి సమస్యలు, పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలు పూర్తిస్థాయిలో సేకరించడం అత్యవసరమని తెలిపారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించనున్నందున, వారికి సరైన సమాచారం అందేలా రాజకీయ పార్టీలు తమ బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను తక్షణమే సమర్పించాలని సూచించారు. బీఎల్ఓలు, ఏజెంట్ల మధ్య సమన్వయం ఉంటే ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా పూర్తవుతుందని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బీఎల్ఓలు ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారం ద్వారా ఓటర్ల వివరాలను నమోదు చేస్తారని, ఇందులో కుటుంబ సభ్యుల వివరాలు, చిరునామా, వయస్సు, అర్హత వంటి అంశాలను సేకరించనున్నారని వివరించారు. సేకరించిన సమాచారాన్ని రెండు ప్రతులుగా తయారు చేసి, ఒక ప్రతిని అధికారుల వద్ద ఉంచి, మరొక



ప్రతిని ఓటరుకు అందజేస్తారని తెలిపారు. ఈ విధానం ద్వారా తప్పులు తగ్గించి, నిజమైన ఓటర్ల జాబితా సిద్ధం చేయడం లక్ష్యమని చెప్పారు.జిల్లాలో ఎక్కడైనా ద్వంద్వ ఓటర్లు, మరణించిన వారి పేర్లు, మారిన చిరునామాలు వంటి లోపాలు ఉంటే ఈ ప్రక్రియలో గుర్తించి సవరించే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు సరైన అవగాహన కల్పించేందుకు రాజకీయ పార్టీలు, స్థానిక నాయకులు ముందుండాలని కోరారు. ఓటర్లు తమ వివరాలను నిజాయితీగా అందించాలని, ఎలాంటి సందేహాలు ఉంటే బీఎల్ఓలను సంప్రదించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో విశ్వసనీయతను పెంపొందించేందుకు ఎస్ఐఆర్ ఒక కీలక దశగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రభుత్వ యంత్రాంగంతో పాటు రాజకీయ పార్టీలు, ప్రజలు కలిసి పనిచేయాలని కలెక్టర్ పునరుద్ఘాటించారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు

## ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి





**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:ఏప్రిల్ 2 నుంచి జిల్లాలో గ్రామసభలను భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రజా పాలన-ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామ, వార్డు స్థాయిలో ప్రజలతో నేరుగా మమేకమవుతూ సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ప్రజాభవన్ నుంచి మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను ఒకే విధంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి, అనంతరం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు.రైతు భరోసా లబ్ధిదారుల జాబితా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను గ్రామసభల్లో చదివి వినిపించాలని ఆదేశించారు. జూన్ 2 నుంచి అమలు చేయనున్న కుటుంబ జీవిత బీమా పథకం గురించి ప్రజలకు వివరించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం పథకం, గ్లాస్ పాలు, రాగి జావా పంపిణీ వంటి అంశాలను తెలియజేయాలని సూచించారు. ఇంటర్ కళాశాల విద్యార్థులకు ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం గురించి కూడా గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని పేర్కొన్నారు.గ్రామపంచాయతీలకు విడుదల చేసిన నిధుల వివరాలను గ్రామసభల్లో ప్రకటిస్తూ పారదర్శకతను పెంచాలని, ప్రతి గ్రామానికి ఎంత నిధులు వచ్చాయో ప్రజలకు తెలియజేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖల సహకారంతో కార్యక్రమాలను ప్రజలకు ఆకర్షణీయంగా నిర్వహించాలని సూచించారు. సంక్షేమంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగ పురోగతిని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఏప్రిల్ 2 నుంచి జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో గ్రామసభలను విస్తృతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు కొత్తగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇంటర్ స్థాయి మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల విద్యార్థుల అల్పాహారం పథకం వంటి అంశాలను గ్రామసభల్లో ప్రజలకు వివరించనున్నట్లు చెప్పారు.ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామసభలను విజయవంతం చేయడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకట రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు

## సూర్యనాయక్ తండా పాఠశాల సందర్శించిన జిల్లా పర్యవేక్షణ బృందం



**జాజిరెడ్డిగూడెం, మార్చి 31 (ప్రభాతవార్త):**

మండలంలోని సూర్యనాయక్ తండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం జిల్లా పర్యవేక్షణ బృంద సభ్యులు సందర్శించి విద్యా బోధన విధానం, విద్యార్థుల ప్రతిభ, పాఠశాల నిర్వహణ, మౌలిక వసతులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, విద్యార్థుల ప్రతిభను చూసి ప్రశంసలు కురిపించారు.విద్యార్థుల క్రమశిక్షణ, విద్యా నైపుణ్యాలు పాఠశాల ఉన్నత ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని బృందం పేర్కొంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కృష్ణ నాయక్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు లింగయ్య యాదవ్‌లను అభినందించారు. భవిష్యత్తులో పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు కోతి రమేష్, గుండేటి లక్ష్మణరావు, కసిరెడ్డి అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట



**మోటకొండూర్ , మార్చి 31, ప్రభాత వార్త:**
విద్యుత్ అధికారులు స్వయంగా ఇంటింటికీ తిరిగి వినియోగదా రుల విద్యుత్ సమస్య లు తెలుసుకుని పరి ష్కరించడం కోసమే ప్రజా బాట కార్యక్రమం అని విధ్యుత్ చీఫ్ ఇంజనీర్ ఆపరేషన్ బాలస్వామి, అన్నారు. ఆయన మంగళవారం ప్రజాబాట కార్యక్రమంలో బాగంగా మండల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని సికిందర్ నగర్ లో విద్యుత్ సమస్యలు పరిష్కరించడానికి ప్రజా బాట నిర్వహిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సురేష్ కుమార్, డి ఈ వెంకటేశ్వర్లు ఏ డి ఈ రాజశేఖర్,ఏ ఈ సృజన్ కుమార్, రమేష్, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాదాస్ప ముత్తాతల భూమిపై ఆర్డీవో విచారణ

## పోలీసుల భద్రాతావలయంలో కొలిక్కిరాని విచారణ



**మర్రిగూడ, మార్చి31, ప్రభాతవార్త:**
మర్రిగూడ మండల కేంద్రంలో సర్వేనెంబర్ 5లో వివాదాస్పద తాత ముత్తాతల భూమిపై ఫిర్యాదుదారుల కోరిక మేరకు చండూరు ఆర్డీవో శ్రీదేవి మంగళవారం విచారణ నిర్వహించారు. భూ కబ్జాకోరులపై మద్దతు తెలిపిన అధికారులవల్ల ఇప్పటివరకు వివాదాస్పదంగా మారడంతో మర్రిగూడ మండల కేంద్రంలో అధికారుల విచారణ మరింత ఝటిలం కావడం విశేషం. ఇప్పటికీ పలుమారు తహసీల్దార్లు తూతూ మంత్రంగా విచారణ చేపడుతున్నారే తప్ప పూర్తిస్థాయిలో న్యాయం జరగలేదని అక్కడి స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఆర్డిఓ విచారణ కొలిక్కి రాకపోవడంతో ఫిర్యాదుదారుల్లో అసంతృప్తి వ్యక్తం అయింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ తక్షణం డివిజనల్ సర్వేయర్ద్వారా పూర్తిస్థాయిలో సర్వే చేయించి న్యాయం చేస్తానని ఇరువైపులా ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. తక్షణం ఈ సర్వే నిర్వహించనట్లయితే అధికారులే లంచావతారం ఎత్తి ఇరువైపులా ఫిర్యాదుదారులకు అన్యాయం చేస్తున్నారనే విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంట తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సర్వేయర్ స్వప్న, ఆర్ఐ పాండురంగారెడ్డి, ఎస్సై ఎం.కృష్ణారెడ్డి బాధితులు, మండల ప్రజలు పాల్గొన్నారు.

## ఇంట్లో నగలు నగదు లేకుండా జాగ్రత్తపడాలి :

**రాజాపేట, మార్చి 31 ప్రభాతవార్త**
ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేసేవారు తప్పకుండా ఇంట్లో నగలు నగదు విలువైన వస్తువులు లేకుండా జాగ్రత్త పడాలని రాజపేట ఎస్సై లింగారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటికి తాళం వేసి వివిధ కారణాలవల్ల ప్రయాణం చేసే వ్యక్తులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసర నివాసితులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో బంగారం వెండి నగదు తో పాటు అమూల్య, విలువైన వస్తువులు ఇంట్లో ఉంచరాదన్నారు. అంటే వస్తువులకు భద్రత ఉండాలని తెలిపారు. దొంగతనాలు చేసే వ్యక్తులు తాళం వేసిన ఇంటిని టార్గెట్ గా చేస్తారని ఎస్సై చెప్పారు. తాళం వేసిన ఇంట్లో విలువైన వస్తువులకు భద్రత ఉండబోదని చోరీకి ఆస్కారం ఉంటుందని చెప్పారు. అపరిచితులు గ్రామాలలో సంచరించినా, అనుమానం ఉన్న వ్యక్తులు తారసపడినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. భద్రత లేని ఇంట్లో నగదు బంగారం వెండి వస్తువులు ఉంచుకోరాదని సూచించారు

## ఘనంగా శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ అభినందన సభ



**రాజాపేట, మార్చి 31 ప్రభాతవార్త**
రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులుగా, ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా 14 సంవత్సరాల పాటు చక్కగా విధులు నిర్వర్తించిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముప్పారపు శ్రీనివాస్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సభ మంగళవారం వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. శ్రీనివాస్ రెడ్డి మంచికి మారుపేరు అని ఉద్యోగరీత్యా, పి ఆర్ టి యు అభివృద్ధికి చేసిన కృషిని పి ఆర్ టి యు నాయకులు పలువురు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసి తీర్చిదిద్ది బావి భారత పౌరులు తయారు చేయడంలో తనదైన శైలిలో కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థులకు మార్గదర్శగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేశారు. పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతూ భవిష్యత్తులో వారి సహాయ సహకారాలు ఈ సమాజానికి అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మధుసూదన్, గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి మండల శాఖ అధ్యక్షులు సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శి గౌటే బాలరాజు, కార్యదర్శి వంశీధర్ , గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయక్, ప్రభాకర్ , తడక రాజు, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్ మాజీ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భారతి, బావిక, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డిని ఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థులు పలువురు నాయకులు తల్లిదండ్రులు జర్నలిస్టులు పూలమాలలు జ్ఞాపికలు పుష్పగుచ్ఛము శాలువాలతో సత్కరించారు.

## నమిలలో మూడు ఇండ్లలో చోరీ..

**రాజాపేట మార్చి 31 ప్రభాతవా**



బ్రతుకుతెరువు నిమిత్తం కుటుంబ సభ్యులతో కలిసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి తాళం వేసిన మూడు ఇండ్లలో దొంగతనాలు జరిగిన ఘటన మంగళవారం బయటపడింది. రాజాపేట మండలం నమిల గ్రామంలోని బుడిగ జంగాల కాలనీలో తాళం వేసి ఉన్న మూడు ఇండ్లలో చోరీ జరిగింది. బాధితులు మోతే నర్సింలు, వానరాశి సమ్మయ్య, మోతే చిన్న రాములు గ్రామస్తులకు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. బ్రతుకుతెరువు నిమిత్తం దాదాపు 45 రోజుల క్రితం ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఆ మూడు కుటుంబాల ఇండ్లకు తాళం వేసి ఉండగా ఈ చోరీ జరిగింది. మోతే నర్సింలు ఇంట్లో పదివేల రూపాయల నగదు చోరీకాగా బీరువాలోని వస్తువులు చిందర వందర చేశారు, వాన రాశి సమ్మయ్య ఇంట్లో ఒకటిన్నర తులాల బంగారం ఒక తులం వెండి 4 వేలు నగదు అపహరణకు గురైనట్లు, మోతే చిన్న రాములు ఇంట్లో నగలు నగదు లేకపోవడంతో ఏ వస్తువులు దొంగతనం కాలేదు. కిటికీ ఊచలు వెంటిలేటర్ ధ్వంసం చేసి ఇంట్లోకి దొంగలు చొరబడినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై లింగారెడ్డి పోలీసులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.

**తుర్కపల్లి, మార్చి 31 ప్రభాతవా ర్త**



బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ సర్పంచులు గుంటి శ్రీశైలం యాదవ్ ,బిచ్చు నాయక్ ,భాస్కర్, వెంకటరెడ్డి, కనకయ్య, పాల్గొన్నారు

## బీసీ కోటాలో చేరి ఎస్సీ కోటా కింద ప్రయోజనాలు పొందే అధికారులపై చర్యలు తీసుకోవాలి



**యాదగిరిగుట్ట మార్చ్ 31, (ప్రభాత వార్త ):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బీసీ కోట లో ఉద్యోగంలో చేరి ఎస్సీ కోటా కింద అన్ని ప్రయోజనాలు పొందుతున్న అధికారులు తక్షణమే గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంఆర్పిఎస్ నాయకులు దేవస్థానం ఈవో భవాని శంకర్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కొండ కింద గల వైకుంఠ ద్వారం ముందు ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ దేవస్థానంలో ఉన్న నిజమైన ఎస్సి వర్గంలో అధికారులకు సరియైన న్యాయం చేకూర్చలేదని వారు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దళిత వర్గంలో ఉన్న అధికారులకు సరైన ప్రమోషన్లు గుర్తింపు రావడంలేదని, ఈ విషయంలో ఉన్నతాధి కారులను తప్పుదోవ పట్టిస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో దళిత వర్గ ఉద్యోగులకు సత్వరమే న్యాయం చేయాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, జిల్లా నాయకులు బూడిద జానీ మాదిగ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి గోపి నాగరాజు మాదిగ,సీనియర్ నాయకులు నేరేడు బాబు మాదిగ, రాంచంద్రం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పూర్తి చేయండి.... . కంకరనైనా తొలగించండి.....

**రాజాపేట, మార్చి 31 ప్రభాతవార్త**
రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామ ప్రజల సంతోషం 15 రోజులు



మాత్రమే ఉండగా అంతకంటే ఎక్కువ కష్టాలు అనుభవిస్తున్నారు. పాము కుంట కాష గూడెం నుండి మూడు కిలోమీటర్లు దూరంలో ఉన్న మొల్ల గూడెం గ్రామానికి గుంతల మట్టి రోడ్డు మాత్రమే ఉండడంతో గ్రామస్తుల నాయకుల కోరిక మేరకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు బీటీ రోడ్డు కి నిధులు మంజూరు చేశారు. అట్టినిధులతో ఇటీవల ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. కిలోమీటర్ మేరా కంకర పరచి 15 రోజులు పని చేసి చేతులు దులిపారు. దీంతో గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలన్న ఇతర గ్రామాల నుండి మొల్లగూడెం పోవాలన్న ప్రయాణికులకు ప్రజలకు నరకం కనిపిస్తుంది. విద్యార్థులు వ్యాపారులు యువకులు, మహిళలు ఉద్యోగులు నిత్యం అరగోస పడుతున్నారు. గ్రామానికి వచ్చే బస్సులు కూడా రద్దయ్యాయి. ఇట్టి పరిస్థితిని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పరచిన కంకర ను తొలగించాలని లేకపోతే బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలని ప్రజలందరూ అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**రాజాపేట మార్చి 31 ప్రభాతవార్త**
బసంతాపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు 5 లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్లపల్లి రాజు గౌడ్ వార్డు సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి గంధ మల్ల కవిత వడ్లకొండ రాములమ్మ ములకలపల్లి రమేష్ వడ్లకొండ మాధవి, గ్రామస్తులు మెండు భాస్కర్ రెడ్డి మెండు మధుసూదన్ రెడ్డి మెండు మహేందర్ రెడ్డి గంధ మల్ల బాలకృష్ణ గొల్లపల్లి స్వామి వడ్లకొండ నరసయ్య వడ్లకొండ రాజయ్య వడ్లకొండ స్వామి వడ్లకొండ మహేష్ బాబు మెండు భగవాన్ రెడ్డి నారెడ్డి చంద్రారెడ్డి మెండు సాయికుమార్, వడ్లకొండ శివ, లు పాల్గొన్నారు. సీసీ రోడ్డు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు

## రసాయని క ఎరువుల వినియోగాన్ని తగ్గించండి

త్రిపురారం, మార్చి 31. ప్రభాతవార్త:.

భూసార పరీక్షల ద్వారా నేల స్వ భావాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా అవసరమైన ఎరువులను వినియోగించి నేల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచడంలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సౌజన్యంతో నిర్వహించిన కిసాన్ మేళ వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతులు మూసా పద్ధతి వ్యవసాయ విధానాలను విడనాడి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తల సలహాలతో పంట మార్పిడి విధానాలను పాటించాలన్నారు. అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిలో నూతన వంగడాలతో పత్తి దిగుబడులను పెంచుకోవచ్చున్నారు. అనంతరం ఏ ఆర్ ఎస్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. లింగయ్య మాట్లాడుతూ ఉద్యానవన పంటల్లో భాగంగా పండ్ల తోటల సాగు, పత్తి సాగు తగ్గిందని ప్రత్యామ్నాయంగా దీర్ఘకాలిక వంగడాలైన ఆయిల్ ఫామ్ తోటలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఆ పంటను సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీపై డ్రిప్పు తదితర సౌకర్యాలతో పాటు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. దేశ జనాభాకు అవసరమైన నూనె గింజలు



అందుబాటులో లేకపోవడంతో అవసరమైన నూనె పదార్థాలను దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఉద్యానవన శాఖ అధికారి రిషిత మాట్లాడుతూ స్వయం సమృద్ధి కొరకు నూనె గింజల ఉత్పత్తులు పెంచాలని అందులో భాగంగానే నీటి సాంద్రత అధికంగా గల ప్రాంతాలలో ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేయాలన్నారు. నానో యూరియా, నానో డిఏపి వినియోగంపై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ పంటల సాగుపై ఆదర్శ రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా వివిధ రకాల యంత్రాలవినియోగంపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంప సాగర్ సర్పంచి కొండ రమాదేవి భాస్కర్, ఏ ఆర్ ఎస్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్, కెవికె గడ్డిపల్లి కార్యక్రమాల సమన్వయకర్త నరేష్, శాస్త్రవేత్తలు రాములమ్మ, హిమబిందు, అగ్రోన మి ఏజీఎం ప్రసాద్, పశు వైద్యులు డాక్టర్ శశికళ, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఇస్రాయిపల్లికుంటలో పేర బోయిన బాలమ్మ అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించారు. వారిది నిరుపేద కుటుంబం కావడంతో పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నెల్లుట్ల చంద్రబాస్ 5వేల రూపాయలు,నెల్లుట్ల సుధాకర్,నెల్లుట్ల సుధాకర్ తో పాటు హనుమాన్ యూత్ సభ్యులు తమ వంతు సహాయంగా మృతురాలి కుటుంబ సభ్యులకు మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, నాయకులు పేరుబోయిన రాజు,హనుమాన్ యూత్ అధ్యక్షులు పేరబోయిన గణేష్,సభ్యులు నెల్లుట్ల బాలరాజు,నెల్లుట్ల శ్రీశైలం,పేరబోయిన బస్వరాజ్,నెల్లుట్ల బాల నరసింహ,నెల్లుట్ల రాజు, పేరబోయిన ధర్మేష్, పేరబోయిన భాస్కర్, పేరుబోయిన రాజ్ కుమార్,పేరబోయిన బాలకృష్ణ,నెల్లుట్ల శ్రీకాంత్, నర్రోల బాలస్వామి, నెల్లుట్ల బస్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ అవార్డును అందుకున్న రావుల వెంకటనారాయణ గౌడ్

గుర్రంపోడు,మార్చి 31, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు,పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్ మనం ఫౌండేషన్ వారి ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారాన్ని మంగళవారం హైదరాబాదు రవీంద్రభారతిలో నిర్వహించిన అవార్డుల ప్రధానోత్సవంలో మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల చక్రవర్తి, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, దైవజ్ఞశర్మ,అష్టావధాని సురభి శర్మ ఇతర ప్రముఖులు చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా వెంకటనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో తెలుగు ఉపాధ్యాయులుగా తాను అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి మనం



ఫౌండేషన్ వ్యవస్థాపకులు కడప గాండ్ల చక్రవర్తి తనకు ఈ అవార్డును అందజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉగాది విశ్వవిఖ్యాత మహోన్నత జాతీయ పురస్కారాన్ని అందుకున్న రావుల వెంకటనారాయణ గౌడ్ ను ఆయన స్నేహితులు, బంధువులు,శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు అభినందించారు.

## విగ్రహా ఏర్పాట్ల పనులను పర్యవేక్షించిన బీర్ల



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: ట్యాంక్ బండ్ వద్ద మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల నిర్మాణ పనులను ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్షి ంచారు. హైదరాబాద్‌లోని ఐమాక్స్ థియేటర్‌కు ఎదురుగా ఉన్న లేక్ వ్యూ పార్క్ ప్రాంగణంలో ఏప్రిల్ 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ విగ్రహాల ఆవిష్కరణ జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కొండా సురేఖలతో కలిసి ఎమ్మెల్యే పనుల నాణ్యత, వేగం , కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే వంటి మహనీయుల విగ్రహాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. వారి ఆలోచనలు ప్రజల్లో చైతన్యం కలిగించి సామాజిక సమానత్వానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు

## కుల వివక్షకు గురి చేస్తే చర్యలు తప్పవ్

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



భువనగిరి మండలం వీరవెల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భువనగిరి డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్, డివిఎంసి సభ్యుడు బర్రె సుదర్శన్ పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో కులం పేరుతో దూషించడం, వివక్ష చూపడం చట్టపరంగా నేరమని వారు స్పష్టం చేశారు. అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో కొందరు కుల వివక్షతో వ్యవహరిస్తూ ప్రజలను మానసికంగా వేధిస్తున్నారని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉన్నాయని, కులం పేరుతో అవమానించినా లేదా వివక్ష చూపినా పోలీసులు కేసులు నమోదు చేసి జైలుశిక్షతో పాటు జరిమానా విధిస్తారని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని శివాలయం, రామాలయం వద్ద దళితులు వివక్షను ఎదుర్కొంటున్నట్లు తెలిసిందని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే గ్రామస్థులు జనావాసాల మధ్య ఉన్న సెల్ టవర్‌ను తొలగించాలని అధికారులను కోరారు. భువనగిరి రూరల్ ఎస్సై 2 శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో యువత అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సహించబోమని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల సంఘం నాయకుడు కొడారి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బలరాం, హెచ్‌డబ్ల్యూఓ నాగసైదులు, ఎంపిహెచ్ఓ కవిత, మాజీ ఎంపిటిసి కంచి మల్లయ్య, జీపీఓ అనిల్ కుమార్, ఏఎస్సై సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ వార్డు సభ్యులు, రేపాక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య ప్రణాళిక అధికారికి ఘన వీడ్కోలు



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి వెంకట రమణ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్య ప్రణాళిక అధికారిగా వెంకట రమణ జిల్లాలో తక్కువ కాలంలోనే కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రణాళికల రూపకల్పనలో చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా జనగణన-2027కు సంబంధించి అధికారులకు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విజయవంతం చేయడంలో ఆయన పాత్ర విశేషమని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాల సాధనలో సమర్థవంతంగా పనిచేసి సహచరులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో కొనసాగాలని ఆకాంక్షి స్తూ ఆయురారోగ్యాలతో ఆనందకరమైన జీవితం గడపాలని కోరుకున్నారు.ముఖ్య ప్రణాళిక అధికారిగా వెంకట రమణ అందించిన సేవలు జిల్లాకు చిరస్మరణీయమని అన్నారు. జనగణన-2027లో భాగంగా శిక్షణ తరగతులను నిబద్ధతతో నిర్వహించారని అభినందించారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షి ంచారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షుడు, సంయుక్త చర్యా సమితి అధ్యక్షుడు మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, సహచరులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో అరుదైన సేవలు అందించారని పేర్కొన్నారు.పదవీ విరమణ పొందిన వెంకట రమణ తన సేవా కాలంలోని అనుభవాలను పంచుకుంటూ, సహచరుల సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి తదితరులు కలిసి వెంకట రమణకు స్మారక చిహ్నం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శోభారాణి, జిల్లా ఆదాయ అధికారి జయమ్మ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

. ఆత్మకూర్ ఎం మార్చి 31 ప్రభాతవార్త

ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని సీఈఓ యాస కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు 50వ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు రాకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా ఉండడంతో సమావేశం వెలవెల పోయింది ఈ సందర్భంగా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలో ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. దళారీల కు రైతులు అమ్మ వద్దని ఆయన సూచించారు పంటపై పెట్టిన పెట్టుబడి రావాలంటే ఐకెపి సెంటర్లో అమ్ముకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి ,మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, హమాలి సంఘం నాయకులు లోడి అయిలయ్య, మల్లం నరసయ్య సిబ్బంది బిక్షపతి, చిత్తార్ల నరేష్, పాశం పావని, శిరీష రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు తప్పనిసరి చేయాలి

**మోత్కూర్ మార్చి 31 ప్రభాతవార్త;**

ప్రైవేట్ రంగం వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో రిజర్వేషన్ల అమలు తప్పనిసరి చేయాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల అవకాశాలు తగ్గిపోతున్న వేళ, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు లేకపోవడం వల్ల దళితులు, వెనుకబడిన వర్గాలు ఉపాధిలో వెనుకబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. భువనగిరి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) 2వ మహాసభలు మోత్కూర్‌లోని కేఆర్ భవన్‌లో కాసపాక దయాకర్ అధ్యక్షతన జరిగాయి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన అనిల్ కుమార్ మాట్లాడుతూ, రాజ్యాంగం హామీ ఇచ్చిన సమానత్వం, సమాన అవకాశాలు ప్రైవేట్ రంగంలో అమలుకావడం లేదని విమర్శించారు. ప్రైవేట్ కంపెనీలు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్నప్పటికీ, అక్కడ రిజర్వేషన్ల లేమి వల్ల దళిత యువతకు అవకాశాలు తగ్గుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాల్లో సమానత్వం లేకపోవడం సామాజిక అసమానతలకు దారి తీస్తుందని అన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందే ప్రైవేట్ సంస్థల్లో రిజర్వేషన్ విధానం అమలు చేయాలని, నియామకాల్లో పారదర్శకత కోసం చట్టపరమైన మార్పులు అవసరమని సూచించారు. కుల వివక్షను అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అమలుపై పర్యవేక్షణ కోసం స్వతంత్ర కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోకపోతే




రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర 2వ మహాసభలు ఏప్రిల్ 17, 18 తేదీలలో వరంగల్ జిల్లాలో జరగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి యనాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శిలు బొలగని సత్యనారయణ, చేడే చంద్రయ్య, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, నాయకులు ఎఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శాంతికుమార్, ఇంజ హేమలత, కిష్టమ్మా ,జిట్టా రాములు, న్యాతకాని కిష్టమ్మా, భాగ్యమ్మ, కట్ల యాదగిరి, చెడే సుందర్, బాల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పై పోలీసుల కళాప్రదర్శన

..హెల్మెట్ లేకుండా పట్టుబడితే లైసెన్స్ రద్దు డీ ఎస్పీ రాజశేఖర్ రాజు

మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త



హెల్మెట్ లేని ప్రయాణం నేరమని... హెల్మెట్ లేకుండా బైక్ నడుపుతూ పట్టు పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తామని మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు నల్గొండ పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలను డీ ఎస్పీ ప్రారంభం చేశారు. ఈ పోలీస్ కళాబృందం కళాకారులు యముడు ,చిత్రగుప్తుడు, యమ బటుల వేషధారణలో హెల్మెట్ లేకుండా జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు . కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగభూషణరావు, టూ టౌన్ సిఐ సోమ నరసయ్య ,నల్గొండ ఉమెన్ పి ఎస్ సి ఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్ యాదవ్, వన్ టౌన్, టూ టౌన్ ఎస్ఐలు సైదిరెడ్డి, రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు

## రిటైర్మెంట్ బకాయిలు చెల్లించాలి

**నడికుడ, మార్చి31(ప్రభత వార్త):**

పదవి విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బకాయిలను చెల్లించాలని నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న వింజమూరి మనోరమ పదవి విరమణ సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ తర్వాత బకాయిలు ఆలస్యమవడంతో పలువురు ఉద్యోగులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని వాటిని వెంటనే చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి ఇప్పిస్తానని, నగదు రహిత హెల్త్ కార్డును, ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, ప్రమోషన్లు కూడా ఇప్పిస్తానని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని గత 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో తన సేవలు అందించి ఎందరో విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దిన మనోరమ గారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆమె శేష జీవితం బాగుండాలని అన్నారు. అనంతరం శ్రీపాల్ రెడ్డి వింజమూరి మనోరమ దంపతులను ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా మనోరమ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పలీత శ్రీహరి, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గొట్టే ముక్కల శ్రీనివాస్ రెడ్డి, మోడెం రాజేందర్ బాబు, గౌరిశెట్టి శ్రీధర్, నన్నేసాహెబ్, మండల విద్యాశాఖ అధికారి కున్సోతు హనుమంతరావు, నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి కటుకోజ్వల సతీష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరుగు శంకర్, జిల్లా కార్యదర్శి బేబీ రాణి, జయశ్రీ, ప్రణీత, శ్రీదేవి, సబీనా అంజుమ్, రమా, నరసింహారెడ్డి, శ్రీనివాస్, భరత్ జితేందర్ రావు, జయేందర్ , రాజేందర్, పరకాల మండల శాఖ అధ్యక్షులు దగ్గు తిరుపతిరావు, కౌకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞాన ప్రసూనంబ మరియు ఉపాధ్యాయ బృందము, పాల్గొన్నారు

## కొరడా జలపిస్తున్న సివిల్ సప్లై శాఖ
## అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

**దారి మళ్లించిన 130 సిలిండర్లను స్వాధీనం**

**సివిల్ సప్లై శాఖ అధికారి రోజా రాణి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లాలో గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణాపై పౌరసరఫరాల శాఖ గట్టి దెబ్బకొట్టింది. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రోజా రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక దాడులు అక్రమార్కులకు చెక్ పెట్టాయి. దారి మళ్లించి వాణిజ్య అవసరాలకు తరలిస్తున్న 130 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకోవడంతో జిల్లాలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఇటీవల జిల్లాలో గృహ వినియోగానికి కేటాయించిన గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, చిన్న పరిశ్రమలు, ఇతర వాణిజ్య అవసరాలకు అక్రమంగా మళ్లిస్తున్నట్లు పౌరసరఫరాల శాఖకు వరుస ఫిర్యాదులు అందాయి. దీనిపై అప్రమత్తమైన అధికారి రోజా రాణి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, కీలక ప్రాంతాలు, గోదాములు, రవాణా మార్గాలపై నిఘా పెంచారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా కదులుతున్న ఒక వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, సరైన పత్రాలు లేకుండా భారీగా గ్యాస్ సిలిండర్లు తరలిస్తున్నట్లు బయటపడింది. విచారణలో అవి గృహ వినియోగ సిలిండర్లేనని, వాటిని అధిక ధరలకు విక్రయించేందుకు దారి మళ్లిస్తున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బీబీనగర్, పోచంపల్లి ,చౌటుప్పల్ ,పోచంపల్లి, రామన్నపేట ,వలిగొండ ,ఆలేరు ,భువనగిరి, మోత్కూరు తదితర మండలాల్లో సివిల్ సప్లై సంస్థ శాఖ అధికారి రోజా రాణి సారధ్యంలోని సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ బాలమణి పర్యవేక్షణలో ప్రత్యేక దాడులు చేసి గృహ అవసరాల సిలిండలను బ్లాక్ మార్కెట్లకు తరలిస్తూ వాణిజ్య అవసరాలకు దొడ్డి దారిన దారి మళ్లిస్తున్న అక్రమార్కులపై కేసులు నమోదు చేసి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 130 సిలిండర్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తులపై అవసరమైన కేసులు నమోదు చేశారు. ఇదే కాకుండా, మరో రెండు



మూడు ప్రాంతాల్లో కూడా అధికారులు తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలను గుర్తించినట్లు సమాచారం. జిల్లాలో గ్యాస్ దందా ఒక పద్ధతిగా మారుతున్నట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ చర్యలతో అక్రమార్కుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇప్పటి వరకు ఎలాంటి భయం లేకుండా సాగుతున్న ఈ అక్రమ వ్యవహారం, ప్రస్తుతం అధికారులు కఠినంగా వ్యవహరించడంతో కుదేలవుతోంది. ఈ సందర్భంగా అధికారి రోజా రాణి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల కింద ప్రజలకు అందించాల్సిన గ్యాస్ సిలిండర్లను దారి మళ్లించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలు ప్రజలకు నష్టం కలిగించడమే కాకుండా, సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తాయని తెలిపారు. అక్రమ రవాణా, నిల్వలు, బ్లాక్ మార్కెట్‌పై ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం చూపబోమని హెచ్చరించారు. అదేవిధంగా, గ్యాస్ ఏజెన్సీలు కూడా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు కూడా ఎక్కడైనా గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, రవాణా గమనించినట్లయితేపౌరసరఫరాల శాఖకు తెలియజేయాలని కోరారు. జిల్లాలో పౌరసరఫరాల శాఖ తనిఖీలు ఇకముందు మరింత కఠినంగా, నిరంతరంగా కొనసాగనున్నాయని అధికారులు స్పష్టం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటూ, సరఫరా వ్యవస్థను పారదర్శకంగా కొనసాగించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు

# వైభవంగా లక్ష మల్లెల అర్చన

## లక్షవత్తుల దీపోత్సవం

**మిర్యాలగూడ, మార్చి 31 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి మైదానంలో ఐదు రోజుల నుంచి శ్రీ మహాలక్ష్మి ్మ యాగము వైభవంగా నిర్వహిస్తున్నారు. శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారి సంకల్పంతో వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం లక్ష మల్లెలఅర్చన, శ్రీ వైనతే యేష్టి యజ్ఞం, లక్ష ఒత్తుల దీపోత్సవం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ కుమార్ లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాలక్ష్మి ్మ మహోత్సవ కమిటీ సభ్యులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్



కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, కార్యదర్శి2, పోలిశెట్టి ధనుం జయ, రేపాల పురుషోత్తం రెడ్డి, చీదళ్ళ శ్రీనివాస్ (ఆయిల్) గుంటూరు చంద్రశేఖర్, గుండా నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వసుంధర ఆలయ సేవా సంఘం సేవకులు పలు సేవలు చేశారు.





# ట్రాఫిక్ నియమాలపై ప్రత్యేక డ్రైవ్ ఉల్లంఘనలపై చర్యలు

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 31



ట్రాఫిక్ నియమాలను పాటించకుండా ఉల్లంఘిస్తే జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియమాల అమలు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. నిబంధనలు అతిక్రమించిన వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంబంధిత యువకులు మరియు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించి, భవిష్యత్తులో ఇటువంటి తప్పిదాలు పునరావృతం చేయవద్దని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ప్రయాణించాలని పోలీసులు సూచించారు.

# బాలల చట్టాల పరిరక్షణకే మిషన్ వాత్సల్య పథకం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 31



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మిషన్ వాత్సల్య పథకం కింద బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాలు సోమవారం మండల బాలల పరిరక్షణ కమిటీ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీ లకు ఎంపీడీవో కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు, లైంగిక వేధింపులు, దత్తత, ఫోస్టర్ కేర్, శిశుగృహాలు, మాదక ద్రవ్యాలు, బాలల హక్కులు మరియు చట్టపరమైన రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా బాలల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఉమేష్ కుమార్, హెల్త్ ఆఫీసర్ చంద్రకళ, ఏపీఎం జీడికల్లు, నార్కెట్పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సూపర్వైజర్ సరిత, బాలల పరిరక్షణ విభాగం అధికారి రేవతి, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు , ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది మరియు అశ్విత ఎన్జీవో ప్రతినిధులు ఝూన్సీ, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# పౌర్ణమి సందర్భంగా స్వామివారి మాస కళ్యాణం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 31** నార్కెట్పల్లి మండలంలోని గోపులాయి పల్లి గ్రామంలో కొలువైయున్నటువంటి ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానం లో పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీవారిజాల వేణుగోపాలస్వామి మాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతులు, కార్యనిర్వహణ అధికారి చిట్టెడి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్షేత్రంలోని మరో ఆలయమైనటువంటి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 16వ తేదీన మాస శివరాత్రి సందర్భంగా స్వామివారి మాస కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు. కళ్యాణోత్సవ కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు సంప్రదాయ దుస్తులు ధరించాలని ఆలయ నిర్వాహకులు కోరారు. ఉత్సవాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.

# హరీష్ రావుపై తప్పుడు ప్రచారం తగదు

హరిశన్న సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ గుండాల మల్లేష్ గౌడ్

**కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త,** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు మీద మీద అధికార కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలను వెంటనే మానుకోవాలని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, హరిశన్న సేవా సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ గుండాల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు మరియు అక్రమ మైనింగ్ వ్యాపారాలపై అసెంబ్లీలో ధైర్యంగా గళం విప్పి మాట్లాడుతున్న వ్యక్తి హరీష్ రావు అని ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపు తున్నందుకే హరీష్ రావు మీద ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వ అవినీతిని బయటపెడుతు న్నందుకు తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు దిగుతూ గౌరవ మాజీ



మంత్రివర్యులు హరీష్ రావు మీద అసత్య ఆరోపణలు చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు క్యాబినెట్ మంత్రులు వెంటనే తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రభుత్వ స్కామ్‌ల గురించి ప్రశ్నించినందుకు మొత్తం టీఆర్ఎస్ శాసనసభ పక్షాన్ని సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి. 6 ,గ్యారంటీలను అమలు చేసి, రైతులు మరియు ప్రజలకు మేలు చేసే విధంగా పారదర్శకంగా పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ పనితనాన్ని విమర్శించిన ప్రజా నాయకుడిని విమర్శించడం అత్యంత దురదృష్టకరమని ఆయన అన్నారు..

# విద్యార్థులకు సామాజిక బాధ్యత అవసరం

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 31



విద్యార్థులకు సామాజిక బాధ్యత ఎంతో అవసరం అని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెంలో వేసవికాలం ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా మారం వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతను కలిగి ఉండా లన్నారు. విద్యార్థులు విజ్ఞానం సంపాదించడంతోపాటు సామాజిక బాధ్య తను కలిగి ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. సామా జిక స్పృహ కలిగిన యువత సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంతో పాటు చైతన్యవంతమైన సమాజానికి ప్రతీకలుగా నిలుస్తారన్నారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో పాల్గొనే విద్యార్థులు గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, నీటి కాలుష్యము, వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక రుగ్మతలు మొదలైన అంశాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ ప్రియ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ హిమజా మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన వ్యక్తిత్వము అవసరమని సూచించారు. చిన్న చిన్న విషయాలకు మానసిక ఒత్తిడికి గురి కావద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా హిస్టరీ అండ్ టూరిజం అర్జంట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయబాబు, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మ్యాథరి ఆనంద్, ఇతర అధ్యాపకులు డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సత్యనారాయణ రెడ్డి, డాక్టర్స్ కాసాని శ్రీనివాస్, వివేక్, అనిల్ కుమార్, ప్రకాష్, ఎల్లారెడ్డిగూడెం గ్రామ వార్డు మెంబర్ మేడి వాసుదేవ్, ఆర్ట్స్ కళాశాల యూనిట్ వన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజం పీడీఓ నాగలక్ష్మీ



**కేతేపల్లి, మార్చి 31, ప్రభాతవార్త :** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని, విశ్రాంత జీవితం సేవకు కేటాయించాలని ఎంపీడీఓ నాగలక్ష్మి అన్నారు. కేతేపల్లి మండల ప్రజా జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ లక్ష్మీనారాయణ పదవీ విరమణ సందర్భంగా కార్యా లయంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు అంకితభావంతో విధులు నిర్వహించి విశేష సేవలు అందించారని ప్రశంసించారు. క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ సేవలందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందేలా చర్యలు తీసు కుంటామని తెలిపారు. అనంతరం లక్ష్మీనారాయణ దంపతులను శాలు వాలు కప్పి, పూలమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ భవాని, రిటైర్డ్ ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఓ రమణయ్య, మండల ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామంలో విద్యుత్ సమస్యలపై డీఈకు వినతి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 31** మండలంలోని యడవల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం గ్రామ ప్రతినిధులు విద్యుత్ శాఖ డీఈ ప్రసాద్ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రామంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు, లూజ్ పోల్స్, పాడైన స్తంభాలు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు మరియు ఇనుప స్తంభాల అవసరం వంటి సమస్యలను సర్పంచ్ కందకట్ల రజనీ యాదవరెడ్డి, ఉప సర్పంచ్ పైళ్ల శ్రీనివాస్ రెడ్డి వివరించారు. ఈ సమస్యలపై డీఈ ప్రసాద్ రావు సానుకూలంగా స్పందించి, త్వరలోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామానికి వచ్చి సిబ్బందితో కలిసి సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాల శంకర్ ప్రసాద్, సామ శాంతిరెడ్డి, వెల్లంల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్ల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

నకిరేకల్, , ప్రభాతవార్త :



ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ పురపాలికలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం ఆయన ఆధ్వర్యంలో ఆశా కార్య కర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. అనంతరం పురపాలిక కేంద్రం లో ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ లను అమలు చేయకుండా ఆశా వర్కర్లను మోసం చేస్తోందని ఆరోపించారు. శాంతి యుతంగా ధర్నా చేయడానికి అనుమతి ఇచ్చి తరువాత అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. ప్రజల ఆరోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లను అణగదొక్కే ప్రయత్నాలు మానుకో వాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్క రించాలని హెచ్చరించారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం, ఉద్యోగ భద్రత, పిఎఫ్/ఈఎస్ఐ సౌకర్యాలు మరియు పెండింగ్ పీఆర్సీ బకాయిల చెల్లింపులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక, ఎస్కే సునీత, కొండ అనసూయ, ఏ. ఐమావతి, వినావతి, స్వప్న, వి. సుజాత, సిహెచ్ చంద్ర, బి. లలిత, పీ. రేణుక, వై. విజయలక్ష్మి, బి. జ్యోతి పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో బిసి సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించాలి.

డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్.



**దేవరకొండ, మార్చి 31,ప్రభాత వార్త :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో చాకలి ఐలమ్మ విగ్రహం ముందు బీసీ సంక్షేమ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడు జరిగేటువంటి అసెంబ్లీ సమావేశాలలో బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టి చట్టబద్ధ కల్పించాలని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా తాము అధికారంలోకి రాగానే మహాత్మ జ్యోతిబాపూలే పేరుతో బీసీ సబ్ ప్లాన్ చట్టం చేస్తామని ప్రతి ఆర్థిక సంవత్సరంలో బీసీల సంక్షేమానికి 20వేల కోట్ల రూపాయలు కేటాయించి ఐదు సంవత్సరాలకు గాను ఒక లక్ష కోట్లు బీసీల అభివృద్ధికి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు కానీ అమలుకు నోచుకోలేదని అన్నారు. బడ్జెట్లో జనాభా ప్రాతిపదికన కాకుండా 3.8 కేటాయింపులు చేసి అందులో అర శాతానికి తక్కువ ఖర్చు చేస్తున్నట్లు గణాంకాలు సూచిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేష్ నేత,పున్న బిక్షమయ్య, జక్కుల అంజి యాదవ్,బొమ్ము శ్రీనివాస్ యాదవ్, పాలమోని శేఖర్ గౌడ్, నట్వా సుధాకర్,చెరుకు అంజి గౌడ్,వెంకట్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బాలునాయక్.



**దేవరకొండ, మార్చి 31,ప్రభాత వార్త :** దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఇటీవల చోటుచేసుకున్న విషాదకరమైన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నేడు పరామర్శించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల విషయం తెలిసిన వెంటనే ఆయన దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పోస్టుమార్టం కోసం ఉంచిన మృతదేహాలకు నివాళులు అర్పిస్తూ వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ కఠిన సమయంలో తాము ఒంటరిగా లేరని వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం వారి వెంటే ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నాగార్జునసాగర్ హైవేలో నిన్న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన అజ్మాపురం వాస్తవ్యులు చెన్నకేశవ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్లు, పోలీసు అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రమాదాలకు గల కారణాలను సమగ్రంగా పరిశీలించాలని, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈపంచాయతీ నిర్వీర్యం

పాఠశాల నిర్మాణాల్లో నాణ్యత లోపం.

అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు

– బీజేపీ నేత పబ్బు సైదులు హెచ్చరిక.



**దేవరకొండ, మార్చి 31,ప్రభాత వార్త :** దేవరకొండ మండలంలో ప్రభుత్వ అభివృద్ధి పనులు అధికారుల నిర్లక్ష్యంతో దారి తప్పుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు లక్షల రూపాయలతో నిర్మించిన ఈగ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభానికి నోచుకోకుండా నిరుపయోగంగా ఉండగా, మరోవైపు పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో నాణ్యతా లోపాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. దేవరకొండ మండలం తాటికోల్ గ్రామ పంచాయతీలో నిర్మించిన ఈపంచాయతీ కార్యాలయం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులోకి రాలేదు. గ్రామస్థులకు డిజిటల్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం మూసివేసి ఉండటంతో ప్రజలు పంచాయతీ పనుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై బీజేపీ నాయకుడు పబ్బు సైదులు మంగళవారం స్థానిక నాయకులతో కలిసి కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ధృవీకరణ పత్రాలు, ఇతర సేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్ధంగా ఉన్న భవనాన్ని ప్రారంభించకుండా ఉంచడం వెనుక కారణాలేమిటని ప్రశ్నించారు. వెంటనే కార్యాలయాన్ని ప్రారంభించి సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధి హామీ పథకం (టీబివిబిఐబీబీ) నిధులతో చేపడు తున్న ప్రహరీ గోడల నిర్మాణం లో నాణ్యతా లోపాలు బయట పడుతున్నాయి. నిబంధనల ప్రకారం పటిష్టంగా నిర్మించాల్సిన గోడలను కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా నిర్మిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.గోడ నిర్మాణంలో అవసరమైన ఫిల్లర్లు పూర్తి స్థాయిలో వేయకపోవడం, నాసిరకం సామగ్రి వినియోగించడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నిర్మాణాలు భవిష్యత్తులో కూలిపోయే ప్రమాదం ఉందని, పాఠశాల విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారవచ్చని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనుల నాణ్యతను పర్యవేక్షించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయకపోవడంపై కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్లకు అధికారుల అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తాటికోల్ ఈపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించడంతో పాటు, పాఠశాల ప్రహరీ గోడల నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులకు సూచన




**నల్గొండ టౌన్ మార్చి 31, ప్రభాత వార్త:** నానో ఎరువుల ద్వారా సుస్థిర వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన తిప్పర్తి మండలం, దుప్పలపల్లి రైతు వేదికలో వ్యవసాయ అధికారులను ఉద్దేశించి నానో ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించడంపై నిర్వహించిన సాంకేతిక ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని, డ్రోన్ సాంకేతికత ద్వారా నానో యూరియాను సమర్థవంతంగా ఉపయోగించి పంట దిగుబడులను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2026 వానాకాలం సాగుకు రైతులను ముందునుండే సన్నద్ధం చేయాలన్నారు.రైతులు సన్న రకం వరి పండించేలా రైతులను ప్రోత్సహించాలన్నారు.వానకాలం సీజన్లో వ్యవసాయ యంత్రాల వినియోగాన్ని పెంచేందుకు ముందుగానే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను రైతులకు వివరించి వేరుశనగ, పెసలు మినుములు వంటి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. అదేవిధంగా రైతులను ఉద్యాన పంటల వైపు మళ్లించి స్వీట్ ఆరెంజ్, మలబార్ వంటి అధిక ఆదాయం ఇచ్చే పంటలను సాగు చేయించాలన్నారు . రైతులు పత్తి సాగుపై దృష్టి పెట్టేలా చూడాలని, నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోకుండా ఒరిజినల్ విత్తనాలు మాత్రమే రైతులకు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి రైతులకు ఇబ్బందికలగకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాకు కేటాయించిన సుమారు 10 వేల సాయిల్ హెల్త్ కార్డులు త్వరితగతిన రైతులకు అందజేయాలని, భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరచే చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు, ఆర్గానిక్ సాగు వైపు మళ్లి అధిక ఆదాయం పొందేలా వ్యవసాయ శాఖ అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, తిప్పర్తి మండల ఏఈఓ సన్నీ రాజ్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

## రహదారి భద్రతలో కట్టంగూరు ఎస్సై మార్క్

కలెక్టర్, ఎస్పీల చేతులమీదుగా ప్రశంసా పత్రం




**కట్టంగూర్, మార్చి 31, ప్రభాతవార్త.** జాతీయ రహదారిపై మృత్యు ఘోషను అరికట్టడంలో అంకిత భావంతో పనిచేస్తున్న కట్టంగూరు ఎస్సై మునుగోటి రవీందర్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ఆయన తీసుకుంటున్న వినూత్న చర్యలను గుర్తిస్తూ జిల్లా యంత్రాంగం ఆయనను జిల్లా స్థాయిలో సత్కరించింది. సోమవారం నల్గొండ కలెక్టరేట్ వేదికగా జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్చంద్ర పవార్ చేతుల మీదుగా ఎస్సై రవీందర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ముఖ్యంగా కట్టంగూరు మండల పరిధిలోని జాతీయ రహదారిపై ప్రమాదాల తీవ్రతను తగ్గించడంతో పాటు,"అరైవ్ అలైవ్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామ గ్రామాన వాహనదారుల్లో చైతన్యం కల్పించిన తీరు అధికారులను విశేషంగా ఆకట్టుకుంది. రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ఆయన చేపట్టిన అవగాహన సదస్సులు సత్ఫలితాలను ఇచ్చాయని ఈ సందర్భంగా అధికారులు కొనియాడారు. ఈ గౌరవం దక్కడంపై ఎస్సై రవీందర్ స్పందిస్తూ.. ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. తన సిబ్బంది కృషి మరియు మండల ప్రజల సహకారం వల్లే ప్రమాదాల నివారణ సాధ్యమైందని, భవిష్యత్తులో కూడా కట్టంగూరును ప్రమాద రహిత మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రత కోసం శ్రమించిన పలు శాఖల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## త్రాగు"నీరు" కోసం అవస్థలు పడుతున్న కోర్ర తండా ప్రజలు.

**దేవరకొండ, మార్చి 31,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణం కోర్ర తండా గ్రామపంచాయతీ ప్రజలకు మిషన్ భగీరథ నీళ్లు రాక అవస్థలు పడుతున్నారు.ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు నెల కిందట పైపులు పగిలిపోయాయని చెప్పడం జరిగింది గ్రామ సర్పంచి మాట కూడా వినని అధికారులు ఈ విషయం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్ తెలియజేయగానే స్పందించి వెంటనే ఎంపీడీవోకు ఫిర్యాదు ఇవ్వగా మిషన్ భగీరథ నీళ్ల అతి త్వరలో అందిస్తామని చెప్పడం జరిగింది కానీ ఇప్పటికి వారం గడిచిన మిషన్ భగీరథ నీళ్లు అందక అవస్థలు పడుతున్న ప్రజలు వెంటనే అధికారులు ఈ విషయంపై స్పందించి సమస్యని పరిష్కరించకపోతే గ్రామ ప్రజలు వందల మందితో బిందెలు తీసుకొచ్చి రోడ్డుపైన ధర్నా నిరసన నిర్వహించాల్సి వస్తుందని అధికారులకు చందు నాయక్ హెచ్చరించారు.

